వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 18, మార్చి 2024 16 పేజీలు



# రాజకీయ నాయకులు ఎన్నికల... నియమావళి పాటించాలి



9లో...

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ పార్టీలకుచెందిన రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని



## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 05 : 09

# నామినేటేడ్ పదవుల్లో 'ఓరుగల్లు'కు పెద్ద పీట





- చైర్మన్లుగా ఐదుగురికి అవకాశం
- ఇనుగాలకు 'కుడా', జంగాకు ఆయిల్ సీడ్స్, గ్రోవర్స్..
- పోడెంకు ఫారెస్ట్ డెవలప్‌మెంట్,
- అయితకు స్టేడ్ ట్రేడ్ ప్రమోషన్..
- బెల్లయ్య నాయక్‌కు గర్జన్ కోపరేటీవ్..
- కొండా వర్గానికి మొండి 'చేయి'..!

2లో..

వరంగల్, ప్రభాతవార్త

గత పదేళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపు ఇస్తోంది. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చెప్పిన ప్రకారం నడుచు కున్న నేతలకు నామినేటేడ్ పోస్టులు దక్కుతున్నాయి అనేది తాజా ఉత్తర్వుల ద్వారా వెల్లడైంది.

**37లో ఐదు ఉమ్మడి వరంగల్‌కు..**

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం రాత్రి 37 కార్పొరేషన్ చైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద పీట వేస్తూ ఐదుగురికి చైర్మన్ పోస్టులు దక్కాయి. వీరిలో ప్రధానంగా పరకాల, వరంగల్ పశ్చిమ, మహబూబాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశించిన ఇనుగాల వెంకటరామ్‌రెడ్డి, జంగా

**అసంతృప్తి జ్వాల..**

పార్టీ కోసం పనిచేసి అవకాశాలు దక్కని నేతలు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం ఆహర్నిశలు కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. శనివారం ప్రకటించిన నామినేటేడ్

# రూ.560 కోట్లతో ఏజెన్సీ గ్రామాల.. అభివృద్ధి...!




- వర్షాకాలం బురద లేకుండా పల్లెల్లో సీసీ రోడ్లనిర్మాణం
- తాడ్వాయి మండలంలో దేవాలయాలు, మసీదులు, ప్రహరీగోడల నిర్మాణం
- బాధిత కుటుంబానికి తహసిల్దార్‌లచే సీఎం నిధుల చెక్కుల పంపిణీ
- ఐటిడిఏ ద్వారా గౌరారం ప్రాజెక్టు నిర్మాణానికి చేయూత
- రాష్ట్ర శిశు సంక్షేమం, పీఆర్ శాఖల మంత్రి సీతక్క

9వ పేజీ


మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలోని పల్లెల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చేయూతనిస్తున్నట్లు మంత్రి సీతక్క అన్నారు. ప్రతి మండలంలోని గ్రామాలలో రోడ్లు బురదమయం లేకుండా సీసీ రోడ్లుగా మారుస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లోని



# బీజేపీలో చేరిన.... ఆరూరి..

## వరంగల్ ఎంపీ బరిలో నిలిచేందుకు కసరత్తు




8లో..

**వరంగల్, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీజేపీలో చేరారు. నిన్న బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఆయన ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. అరూరి బీఆర్ఎస్ ఆయన వీడనున్నారనే ప్రచారం తర్వాత ఇటీవల మాజీ మంత్రి దయాకర్‌రావు, ముఖ్యనేతలు ఆయన్ను బుజ్జగించారు. అధినేత కేసీఆర్ దగ్గరకు తీసుకెళ్లి సముదాయించినా ఫలితం లేకపోయింది. కాగా, అరూరి రమేష్ వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. బీజేపీ అధిష్టానం ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చిందని, ఈ క్రమంలోనే ఆయన బీజేపీలో చేరినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్కొక్కరు కారు దిగి ఇతర పార్టీలో చేరుతున్నారు. బీఆర్ఎస్‌కు

# మూడెంచల పద్ధతిలో... 'పది' పరీక్షలు

- నేటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహణ
- 14 హెల్ప్ సెంటర్ల ఏర్పాటు
- వైర్‌లెస్ సెట్‌తో పర్యవేక్షణ
- జిల్లా వ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాలు
- 12,032 మంది విద్యార్థులు
- 'వార్త'తో హనుమకొండ డీఈవో

వివరాలు 2లో..





వరంగల్, ప్రభాతవార్త :

పదో తరగతి పరీక్షలు ఈ ఏడాది మూడెంచల పద్ధతిలో నిర్వహిస్తోంది. గత ఏడాది కమలాపురంలో జరిగిన పరీక్ష పత్రం లీకేజీ జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తోందని హనుమకొండ డీఈవో అబ్దుల్‌హై 'వార్త'తో మాట్లాడారు. ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివరాలు ఆయన మాటల్లో..

**మాస్ కాపీయింగ్ జరగకుండా..**

జిల్లాలో ఈ ఏడాది తొలిసారిగా మూడెంచల పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తున్నాం. పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్

# నామినేటేడ్ పదవుల్లో ఓరుగల్లుకు పెద్ద పీట

**మొదటి పేజీ తరువాయి :**

రాఘవరెడ్డి, బెల్లయ్యనాయక్ ఉన్నారు. వీరిలో ఇనుగాలకు ప్రతిష్ఠాత్మకమైన కాకతీయ అర్బర్ డెవలప్‌మెంట్(కుడా) చైర్మన్, జంగా రాఘవరెడ్డికి ఆయిల్ సీడ్స్, కార్పొరేషన్, గ్రోవర్స్ ఫెడరేషన్, బెల్లయ్యనాయక్‌కు గిరిజన కోపరేటీవ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పోడెం వీరయ్యకు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లికి చెందిన అయిత ప్రకాశ్‌రెడ్డికి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కాయి.

**అసంతృప్తి జ్వాల..**

పార్టీ కోసం పనిచేసి అవకాశాలు దక్కని నేతలు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం ఆహర్నిశలు కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. తీరు శనివారం ప్రకటించిన నామినేటేడ్ పదవుల్లో చోటు దక్కకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నా మాకు ఇచ్చే గౌరవం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**అజీజ్‌ఖాన్, గాజర్ల అశోక్ దక్కని చోటు..**

అసెంబ్లీ ఎన్నికలకు ముందే సంచలన నిర్ణయం తీసుకుని ప్రతిష్ఠాత్మకమైన హనుమకొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన అజీజ్‌ఖాన్‌కు లిస్ట్‌లో పేరు లేకపోవడం అతడి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట నియోజక వర్గాల ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపులో ముఖ్యభూమిక పోషించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీల అందరినీ ఒక తాటిపై తీసుకవచ్చిన నేతగా ఇతడికి గుర్తింపు ఉంది. అలాగే మావోస్టు కీలక నేతగా, పరకాల అసెంబ్లీ టికెట్ ఆశించిన గాజర్ల అశోక్ కూడా నిరాశ ఎదురైంది. ఇతను పరకాల, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, పాలకుర్తి, జనగామతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కీలక పాత్ర పోషించారు. చాల ఆనెస్ట్‌గా పనిచేయడమే ఇతను చేసిన తప్పా అని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రియాశీలకంగా పనిచేసిన వీరిద్దరితో పాటు పలువురికి స్థానిక ఎమ్మెల్యే నామినేటేడ్ పదవులు ఇప్పించడంలో ఫెల్ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తూర్పు నేతల ఆగ్రహం..**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 37 నామినేటేడ్ పోస్టుల్లో మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ తూర్పుకి మొండి చేయి చూపారు. ఒక పోస్ట్ కూడా రాకపోవడంతో వారు అసంతృప్తిలో ఉన్నారు. మాకు మంత్రి ఉన్నారని అనుకున్నామని కానీ, నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పుకి ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై ముఖ్యనేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మూడెంచల పద్ధతిలో 'పది' పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి :**

బయట పోలీసులు, అలాగే రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశాం. దీంతో సెంటర్‌లో ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం ఉండదు. గత ఏడాది జిల్లాలోని కమలాపుర్ మండలంలో జరిగిన పరీక్ష పత్రం లీకేజీ ఘటన నేపథ్యంలో ఈ లాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**144 సెక్షన్ అమలు..**

జిల్లాలో 314 పాఠశాలలు ఉన్నాయి. 68 పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇందులో ఎనిమిది సెంటర్లను సమస్యాత్మక సెంటర్లుగా గుర్తించాం. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రతి సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నాం.

**68 హెల్ప్ సెంటర్లు**

జిల్లాలో తొలిసారిగా 68 హెల్ప్ సెంటర్ల ఏర్పాటు చేశాం.ఈ నెల 14వ తేదీ నుంచి పని చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సెంటర్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అలాగే సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశాం. నాలుగు చోట్ల పరీక్ష పత్రాలను భద్రపరిచాం. డీఈఓ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన వైర్‌లెస్ సెట్ ద్వారా ఈ నాలుగు సెంటర్లకు సూచనలు అందిస్తాం. దీంతో ఎలాంటి అవకతవకలు జరిగేందుకు ఆస్కారం ఉండదు. ఈ విధానం తొలిసారిగా ఏర్పాటు చేశాం. అలాగే ఒకే వేళ వర్షం పడితే పరీక్ష పత్రాలు తడువకుండా 20 ఎంఎం పాల్‌థిన్ కవర్‌తో భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేశాం.

**ప్రత్యేక తరగతులు..**

పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు అన్ని విధాలుగా సిద్ధం చేశాం. నిర్ణీత కాల వ్యవధిలో పాఠ్యప్రణాళిక పూర్తయింది. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం. అలాగే ఉదయం 8.30 నుంచి వరకు 9.30 అలాగే సాయంత్రం కూడా పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేశాం. జిల్లాలో మొత్తం 12,032 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 6442 మంది బాలురు, 5590 మంది బాలికలు ఉన్నారు.



**పరీక్ష కేంద్రాలు, అధికారులు..**

జిల్లా వ్యాప్తంగా 314 పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. అలాగే జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటలకు పరీక్షలు జరుగుతాయి. వీటి పర్యవేక్షణకు 136 సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, 650 మంది ఇన్విజిలేటర్లను నియమించాం. అలాగే 68 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించాం

**వసతుల కల్పనపై దృష్టి**

జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. దాదాపుగా ఎంపిక చేసిన అన్ని కేంద్రాలలో తాగునీరు. మరుగుదొడ్లు, మూత్రశాలలతో పాటు అన్ని వసతులున్నాయి. అన్ని వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టిసారించాం. అన్ని కేంద్రాలలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బంది కూడా

**అందుబాటులో ఉంటుంది.**

హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు...

ఒక్క నిమిషం నిబంధన ప్రభుత్వం సడలింపు చేసింది. అయినా విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ఒక వేళ పాఠశాల యాజమాన్యం ఫీజ్ చెల్లించలేదని హాల్‌టికెట్ ఇవ్వని పక్షంలో ఆన్‌లైన్‌లో హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్న పరీక్షలకు అనుమతి ఇస్తున్నాం

**మెరుగైన ఫలితాలు ..**

గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది. ఈ ఏడాది మంచి ఫలితాల కోసం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి కసరత్తు చేశాం. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాం. మెరుగైన ఫలితాలు నమోదవుతాయని ఆశిస్తున్నాం.

# పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ టికెట్ గడ్డం వంశీకృష్ణకే ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు గడ్డం వంశీకృష్ణకే టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ లీడర్ పి.మల్లికార్జున్ ఒక ప్రకటనలో అధిష్ఠానాన్ని కోరారు. సుదీర్ఘ కాలంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధి కోసం దివంగత మహానేత కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు వివేక్ ఎంతో కృషి చేశారని, వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వచ్చిన వంశీకృష్ణ పెద్దపల్లి లోక్ సభకు కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తే ఎంపీగా గెలుపు సునాయాసమవుతుందని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బొగ్గు గనుల్లో పని చేసిన సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానాన్ని కాకా వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో తీసుకు వచ్చారని, వివేక్ ఎంపీగా ఉన్న సమయంలో మూసివేసిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఒప్పించి రూ.10వేల కోట్ల అప్పును మాఫీ చేయించి, బిఐఎఫ్ఆర్ నుంచి బయటపడేశారని తెలిపారు. దీని వల్లనే నేడు తిరిగి గ్యాస్ ఆధారంగా రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, మంచిర్యాల, పెద్దపల్లి, ఓదెల, బెల్లంపల్లి, మందమర్రి తదితర ప్రాంతాలలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, రోడ్ల విస్తరణకు కాకాతోపాటు వివేక్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. విశాక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పార్లమెంట్ పరిధిలోని చాలా గ్రామాల్లో బోర్‌వెల్ నిర్మాణం చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని, వేలాది స్కూళ్లల్లో పిల్లలు కూర్చోవడానికి బెంచీలు కూడా సమకూర్చారని ఆయన తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అమర్చేందుకు వీలుగా గోదావరిఖనిలో లయన్స్ క్లబ్‌కు అనుబంధంగా భవనాన్ని నిర్మించి వివేక్ తన ఉదారతను చాటారని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఆయన అధిష్ఠానాన్ని కోరారు.

# హస్తంలో చేరిన ఎంపీటీసీలు

ఐనవోలు,మార్చి17,ప్రభాతవార్త



ఐనవోలు,పున్నేలు గ్రామాల ఎంపీటీసీలు కొత్తూరి కల్పన,చాట్ల అరుణ కాంగ్రెస్ పార్టీలో చేరారు.హైదరాబాద్ గాంధీభవన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు సమక్షంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో వారు హస్తం పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.వారితో పాటు నందనం మాజీ సర్పంచ్ యాకర మంజుల యాదగిరి,మరికొండరు బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు చింత అశోక్,బొల్లపెల్లి రమేష్,నాయకులు నల్లబెట్ట చిన్న రాజు,చాట్ల సూరయ్య,యుగేందర్,శ్రీనివాస్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆర్యవైశ్యులు చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఆదివారం ఎలిగేడు మండలంలోని ఆయన స్వగృహంలో ఆర్యవైశ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాల్వ సుజాతను చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీట్లను పంచారు. ఈ కార్య క్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎల్లంకి రాజేశం,తాటిపెల్లి సతీష్‌బాబు. మాదూరి మల్లేశం, మల్యాల రమణయ్య,పాత మారుతి,కేశెట్టి విద్యాసాగర్, మండల కోశాధికారి కేశెట్టి నాగభూషణం, లక్ష్మణ్, కుమార్, లింగమూర్తి, రవికుమార్, గంప రాజశేఖర్, గంప రాజశేఖర్, భాస్కర్, తిరుపతయ్య, శ్రీనివాస్, జనార్ధన్, పృథ్వి, విక్రమ్, మణికంఠ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరన్నను ప్రకటించడం హర్షనీయం

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్నను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, పెరిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఒక వైపు పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్న ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెరిక కులస్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమలు, శ్వాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల పెరిక కుల సంఘం కులస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు గొర్ల వెంకన్న, గొర్ల రాజమల్లు, అలిశెట్టి సురేష్, దుండె రాజేందర్, అలిశెట్టి మహేష్, అలిశెట్టి హరీష్ తదితరులున్నారు.

# జంపన్నవాగులో భక్తుడు మునిగి దుర్మరణం

**కొత్తూరు కాజ్వేపై చెక్‌డ్యాం నీళ్ళల్లో దుర్ఘటన**

**హైద్రాబాద్ అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర వ్యక్తిగా గుర్తింపు**

**తాడ్వాయి పోలీసు కానిస్టేబుళ్ళ సాహసం ఎంతో గొప్పది**

*మేడారం, ప్రభాతవార్త :*



మేడారం దైవదర్శనానికి వచ్చిన హైద్రాబాద్‌కు చెందిన భక్తుడు జంపన్నవాగులో మునిగి దుర్మరణం చెందాడు. హైద్రాబాద్‌లోని అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర కులస్తుడు దైవదర్శనానికి మేడారం వచ్చాడు. కొత్తూరు కాజ్వే సమీపంలోని చెట్ల కింద దిగారు. ఆడవాళ్ళు వంటవార్పు చేసే క్రమంలో జంపన్నవాగులో స్నానాలు చేసేందుకు రాపాని రాజు అనే వ్యక్తి చెక్‌డ్యాం వద్ద నీళ్ళల్లోకి దిగినట్లు తెలుస్తోంది. లోతు బాగా ఉండడంతో ఈత రాక మునిగి గల్లంతయ్యారు. ఆచూకీ లభించక కుటుంబసభ్యులు వెళ్ళిపోయారు. జాతర అనంతరం భక్తుల రద్దీ తగ్గింది. సమాచారం తెలుసుకున్న తాడ్వాయి పోలీసులు ఏఎస్సై చింత నారాయణ, ఇద్దరు కానిస్టేబుల్‌లు నీలకంఠేశ్వరన్, వెంకటేశ్వరరావు నీళ్ళల్లో మునిగి లోతున్నప్పటికి సాహసం చేశారు. ఇద్దరికి తోడుగా కన్నెపెల్లి గ్రామస్తుడు గొంది నర్సింగారావు, ముగ్గురు కలిసి నీళ్ళలో దిగి వెతకసాగారు. మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. హైద్రాబాద్ కాలనీలో రియలేస్టేట్ ఆఫీసులో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని తండ్రి హనుమంతు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

–ఇద్దరు కానిస్టేబుళ్ళ సాహసాన్ని అభినందించిన జిల్లా పోలీసు



అధికారులు జంపన్నవాగులో భక్తుడు మృతిచెందగా ఇద్దరు కానిస్టేబుళ్ళ సాహసం చేసి కన్నెపెల్లి గ్రామస్తుడి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసారు. జంపన్నవాగులో బాగా లోతు ఉన్నప్పటికి ప్రాణాపాయం అని తెలిసినప్పటికి మృతదేహాన్ని భుజాల మీదకు ఎత్తుకుని వాగులో ఈత ఈదుకుంటూ ఒడ్డుకు చేర్చారు. ఈ విషయం జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలిసింది. కానిస్టేబుళ్ళ సాహసాన్ని కన్నెపెల్లి యువకుడు గొంది నర్సింగారావు కృషిని అభినందనీయమని అన్నారు. పోలీసులు ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి వెళ్ళి సమస్యలు పరిష్కరించడం, ప్రజలకు సేవలందించడం, సమాజంలో ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తాడ్వాయి, పస్ర పోలీసులు చేస్తున్న సేవలు ఎంతగానో గొప్పగా ఉన్నాయని అన్నారు. ములుగు జిల్లాలోని పోలీసులను ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని ప్రజల్లో పేరు తెచ్చుకోవడం మంచి విషయమని అన్నారు. అదేవిధంగా ఊరట్టం వాగులో భక్తుడు మృతిచెందితే ములుగు సీఎస్ఐ విభాగానికి సీఐ అనుముల శ్రీనివాస్, నలుగురు కానిస్టేబుల్ పూజారి రమేష్, సాంబయ్య, ఆర్మీ రమేష్, మరొక ఇద్దరు కానిస్టేబుల్‌లు వాగులో నుంచి మృతదేహాన్ని కావడికి కట్టి గుట్టరాళ్ళ మీద నుంచి కాలినడకన కావడి మోస్తూ ఊరట్టం చేరుకున్నారు. అక్కడ అంబులెన్స్ ద్వారా ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం సమాజంలో గొప్ప విషయం అని అన్నారు. అంత దూరం నుంచి కావడిలో మోసుకు రావడం అంటే సాహసం ఎవ్వరూ చేయలేరని, కానీ సేవలందించిన పోలీసు అధికారి, నలుగురు కానిస్టేబుళ్ళను జిల్లా శబరీష్ అభినందించారు. ఈ విషయం తెలసిన మంత్రి సీతక్క కూడాపోలీసుల సేవలను కొనియాడారు.

# భారతీయ ప్రతిభ రత్న పురష్కారం అందుకున్న ఎండోమెంటు అధికారిణి కవిత

*గార్ల, మార్చి17 ప్రభాతవార్త:*

వంశీ ఈవెంట్స్, మోర్ద్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ అధికారిణి గార్ల వేటవేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ నందనం కవిత భారతీయ ప్రతిభ రత్న 2024 పురస్కారం అందుకున్నారు. ఆదివారం వంశీ ఈవెంట్స్, మోర్ద్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహించే అవార్డుల మహోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోనిర్వహించిన అవార్డుల మహోత్సవంలో భాగంగా సంస్థ డాక్టర్ శ్రీనివాస్, వంశీ, మాఅసోసియేషన్ సభ్యులు కాదంబారి కిరణ్‌కుమార్,లు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి వారి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఎండోమెంట్ అధికారిణి నందనం కవిత మాట్లాడుతు సమాజంలో చేస్తున్న సామాజిక సేవాదృక్పదాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజిక సేవను మరింతగా పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రోత్సహించేవిధంగా అవార్డులు అందించడం జరిగిందన్నారు. గత యేడాది డిసెంబర్‌లో జాతీ బంగారు నంది అవార్డుకు ఎంపికై అందుకోవడం జరిగిందన్నారు. సామాజిక సేవ చేయడానికి బాధ్యతను, అర్హతను పెంచడానికి గార్లమండలంలో శ్రీవేటవేంకటేశ్వర స్వామి కృపతోనే జరుగుత్దన్నారు. భారతీయ ప్రతిభ రత్న పురష్కారం 2024 ఇలా పలకడానికి చాల గర్వంగా ఉందన్నారు. ఈఅవార్డులతో నాలోమరింత బాధ్యతను పెంచుతుందని భవిష్యత్‌లో మరింత సేవాభాగ్యం చేసుకునేలా శ్రీవేటవేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యంలు అందించాలని కోరారు.



అవార్డుకు అర్హత కల్పించిన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డు అందుకోవడం పట్ల శ్రీవేటవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిద రాణి, ప్రధానకార్యదర్శి మాళోత్‌రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లంపరీక్షన్ నరేందర్, జట్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు, మాజీఎంపిపి, ఎంపటిసి మూడ్ శివాజీచౌహన్, అజ్మీర బన్సిలాల్, భూక్య బుజి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రముఖులు భూక్య రాములు నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పానుగంటి రాధాకృష్ణ, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*గార్ల, మార్చి17 ప్రభాతవార్త:*

ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో చంద్రగిరి క్రాస్‌రోడ్డులో పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్ తారాసపడటంతో ఆపి విచారించగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చంద్రగిరి సమీపంలోని చలివాగు నుండి ఇసుకను తోడి అక్రంగా రవాణా చేస్తున్నట్లు రుజువైందని తెలిపారు. ఇసుకట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, సదరు వ్యక్తి రామారావుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పిడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై హెచ్చరించారు.



## నేరాలు-దారుణాలు

# రైలునుంచి జారిపడి యువకుడు మృతి

*జనగామ రూరల్, మార్చి17 ప్రభాతవార్త :*

రైలునుంచి జారిపడి యువకుడు మృతిచెందిన సంఘటన జనగామ సమీపంలోని యశ్వంతాపూర్ వాగు వద్ద చోటు చేసుకుంది. రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఘన్‌పూర్ మండలం కర్కపల్లికి చెందిన అంబాల వంశీ (21) సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపునకు వెళ్లే రైలులో ప్రయాణిస్తుండగా జారి కిందపడి మృతిచెందాడు. ఈఘటనలో మృతదేహం గుర్తుపట్టనంతగా నుజ్జునుజ్జయ్యిందని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వాహన దారులు ట్రాఫిక్ నియామలు పాటించాలి

## యస్ఐ సురేష్

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని బుట్టాయిగూడెం ప్రధాన రహదారి వద్ద స్థానిక యస్ ఐ సురేష్ అద్వర్యంలో పోలీస్ లు వాహన తనిఖిలు చేపట్టారు.వాహన దారుల ఆధార్‌కార్డు,వాహన రిజిస్ట్రేషన్,లైసన్స్ కార్డులను పరిశిలించారు.అనంతరం వాహన దారులతో మాట్లాడుతూ అటో,టాటామ్యాజిక్ ,బోలెరా,ట్రాక్టర్ లాంటి వాహనల్లో ఎక్కువ మందిని ఎక్కించుకుంటే చట్టరీత్య చర్యలు తిసుకుంటామని అన్నారు.ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు.కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వలని అన్నారు.ఈ తనిఖిల్లో సివిల్,సిఆర్‌పిఎఫ్ కమోండోస్ పాల్గోన్నారు.

# 8 లీటర్ల గుడుంబా పట్టివేత ఒకరిపై కేసు నమోదు


*చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త*

మండలంలోని చల్లగరిగ గ్రామంలో నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్న ఓదెల మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాఖాన్ తెలిపారు. మండలంలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ వద్ద తక్కువ ధరకు గుడుంబాను విక్రయించి చల్లగరిగా గ్రామంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూంటాడని తెలిపారు. పెట్రోలింగ్ చేస్తూండగా సమాచారం మేరకు దాడులు జరిపి ఎనిమిది లీటర్ల గుడుంబాను పట్టుకొని మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడులో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శిగా రాజు

*చిన్నగూడూరు,మార్చి17,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా దాసరి రాజు నియమించినట్లు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు ఆదివారం సంబందిత నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండలంలో పార్టీ పటిష్టతకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం రావడానికి కృషిచేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుండి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు గండ్లె భద్రయ్య, ఉపాధ్యక్షుడు మేఘ్యా, వెంకటయ్య, యాకన్న, దాసరి యాకన్న, జగన్, బాలు, లక్ష్మి, శ్రావణ్, అజయ్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ నుండి టిప్పర్లకు దిగిన ఇసుక అక్రమ దందా

**-రెండు లారీలను పట్టుకున్న కొయ్యూరు పోలీసులు**

**-అప్రమత్తమైన ఇతర లారీ డ్రైవర్లు, రోడ్లపై అన్ లోడింగ్**



మల్హర్‌రావు, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల, మల్లారం మరియు వల్లెంకుంట పేర్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచులలో అంతా సజావుగా జరుగుతుంది అని అనుకుంటున్న సమయంలో అనుకోకుండా ఆదివారం తెల్లవారే సరికి తాడిచర్ల మల్లారం ప్రధాన రహదారి పై లారీల కొద్దు ఇసుక రోడ్డు పై కుప్పలుగా పోసి ఉండడాన్ని చూసిన జనం ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలియక అయోమయానికి గురయ్యారు. ఇదిలా ఉండగా కొయ్యూరులో రెండు లారీలను, కాటారంలో నాలుగు లారీలను పోలీసులు పట్టుకోవడంతో పట్టుకున్న లారీలు సైతం తాడిచర్ల క్వారీలో నుండే అక్రమంగా తరలుతున్నాయా అనే అనుమానం వ్యక్తమౌతుంది. కొయ్యూరు కాటారంలో లారీలను పోలీసులు పట్టుకోవడంతో సమాచారం అందుకున్న మార్గమధ్యంలో ఉన్న ఇతర ఇసుక లారీల డ్రైర్లు అప్రమత్త పై ఎక్కడి లారీలను అక్కడనే లారీలను అక్కడనే, లారీలలో ఉన్న ఇసుకను రోడ్ల మీద పారబోసి పరారైనట్లు తెలుస్తుంది. ఇంత భారీ ఎత్తున లారీల కొద్దీ ఇసుక ఎన్ని రోజుల నుండి తరలుతుందో, అక్రమంగా తరలించిన ఇసుకను ఏ పట్టణాలలో అమ్ముతున్నారో తెలుసుకోవాల్సి ఉంది. ఇంత భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు మాత్రం తమకు ఏమీ తెలియనట్టు ఉండడం కోసం మెరుపు.




## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు పట్టివేత

**-ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్టు తెలిపిన**

**-కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్.**

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీలను సీజ్ చేసి డ్రైవర్ మీద మరియు వెహికల్ ఓనర్ మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా తాడిచర్ల మల్లారం ప్రధాన రహదారి పై అక్రమంగా పోసి ఉంచిన నాలుగు ఇసుక కుప్పలను మండల తాహాశీల్దార్‌కు అప్పగించడం జరిగిందని తెలిపారు. అదే విదంగా బిల్లులు లేకుండా దొంగ ఇసుక తరలిస్తే ఎలాంటి వ్యక్తులైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగర్జునరావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ హెచ్చరించారు.

## రెవెన్యూ కార్యాలయంలో భారీగా బదిలీలు

**-ఆర్.ఐ సరిత పలిమల సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ**

**-మండల నూతన ఆర్.ఐగా రాజశేఖర్**

మల్హర్‌రావు, ప్రభాతవార్త

మండల తహాశీల్దార్ కార్యాలయంలో సుధీర్ఘకాలంగా ఆర్.ఐగా సేవలందిస్తున్న సరిత బదిలీ పై పలిమెల మండల సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ కాగా జూనియర్ అసిస్టెంటు నారా మధుకర్ మహాముత్తారం తహాశీల్దార్ కార్యాయానికి ఆఫీస్ సబర్డినెట్ గట్టయ్య మహాదేవ్‌పూర్ మండలానికి ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ మహాదేవపూర్ మండలానికి బదిలీ అయినట్టు మండల తహాశీల్దార్ రవికుమార్ తెలిపారు. అదే విధంగా మండలానికి నూతన ఆర్.ఐగా పలిమెల మండలంలో ఆర్.ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్‌గా కీర్తన ఆఫీస్ సబార్డినేట్‌గా మల్లేష్, ధరణి ఆపరేటర్‌గా సంతోష్ బదిలీ పై మండలానికి వచ్చినట్లు తాశీల్దార్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు

టేకుమట్ల, మార్చి 17, ప్రభాతవార్త



టేకుమట్ల మండలం కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని వసతుల సమకూర్చినటు్ల స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 02వ తేదీ వరకు జరిగే పదవ తరగతి బోర్డు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. పదవ తరగతి ఎగ్జామ్ ఉన న్నందున టేకుమట్లలో 144 సెక్షన్ నిర్వహించడం జరిగినది, ఎగ్జామ్స్ జరిగే సెంటర్ వద్ద గుంపులు గుంపులుగా గుమ్మికూడి ఉండరాదు. విద్యార్థిని, విద్యార్థులు, పరీక్షలు రాసే సమయంలో టేకుమట్ల మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని ఎస్సై హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎరుకల కులస్తులకు సముచిత న్యాయం

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎరుకల కులస్తులకు సముచిత న్యాయం లభించిందని ఏకలవ్య మండల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రబుత్వం ఎరుకల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాక దానికి చైర్మన్‌గా రాయపురం సాంబయ్యను ఎంపిక చేయడం పట్ల ఆ కుల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కమిటీ అధ్యక్షుడు పులుచేరు జంపయ్య ఆధ్వర్యంలో ఆదివారం సమావేశమై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే అనాధి కాలం నుండి తాము ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. అలాగే న్యాయపరమైన డిమాండ్ల నెరవేర్చాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు.


**-ఎమ్మెల్యేను కలిసిన సంఘ బాధ్యులు....**

మండల కమిటి అధ్యక్షుడు జంపయ్య ఆధ్వర్యంలో వారంతా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాన్న రోజుల్లో ఎరుకల సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే కులవృత్తిని నమ్ముకొని జీవించే వారందరికి ఆర్థిక చేయూత అందివ్వాలన్నారు. ఈ సమావేశంలో పల్లకొండ తిరుపతి, పులుచేరు రాజేందర్, పులుచేరు వెంకటేష్, పల్లకొండ మల్లయ్య, సారయ్య, నర్సయ్య, సురేష్, సాంబరాజు, కట్ట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో తోపనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారు కుమారస్వామి అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్‌రెడ్డి, వర్రె సూరయ్య, కొత్తపల్లి రత్నం, చాగంటి నారాయణ, జంపయ్య, రాములు, ఇంద్రసేనారెడ్డి, తిరుమల్, బండారు శివ శంకర్, హరీష్, కక్కెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## మండల వాసికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ పదవి

**-హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

**-మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన ప్రస్తుత భూపాలపల్లి జిల్లా డిసిసి అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డికి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండల కాంగ్రెస్ నాయకులు, వల్లంకుంట గ్రామ ప్రజలు ఆనందంతో పటాకులు పేలుస్తూ, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందించిన ప్రకాష్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినందుకుగాను రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనపభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య శాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్, మాజీ ఉప సర్పంచ్ మమత, కోయ్యుర్ మరియు వాళ్లెంకుంట గ్రామ శాఖల అధ్యక్షులు గడ్డం ప్రేమ్ కుమార్, వేల్పుల మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్‌తో పాటు సీనియర్ నాయకులు ఐత సమ్మిరెడ్డి, బాపు రెడ్డి, స్వామి రెడ్డి, శ్రీనివాసరావుతో పాటు యువజన నాయకులు ఎడ్ల రాము, అడపా రాజు, రవీందర్ నాయక్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎంపి మాలోతు కవిత

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని ఆకులతండా గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దారావత్ రవి- పద్మ దంపతుల కుమార్తె విష్ణుప్రియ సంతోష్‌ల వివాహ వేడుకకు మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు కూకట్ల రవి, ప్రధాన కార్యదర్శి ధరావత్ విజయ్, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లక్ష్మి, బోయిని సమ్మలు, ఉప్పునూతుల వీరాచారి, దొంగల కుమారస్వామి, కన్నెబోయిన రాజు, బుసాని స్వామి, గోజ్యా, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాలం కాటేసింది... ఓభాగ్యుడు అందుడు అయ్యాడు

## -అపన్న హస్తం కోసం ఎదురుచూపు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

కాలం కాటుకు ఓ అభాగ్యుడు అంధుడుగా మారిపోయాడు.. వివరాల్లోకి వెళ్ళగా సల్లూరి అజయ్ అనే యువకుడు చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోయి అనాధగా మారడంతో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో ఒక కాలు కోల్పోయి మతిస్థిమితం కోల్పోయి అవిటివాడుగా ఉన్న తాతయ్య వృద్ధురాలు అమ్మమ్మల దగ్గర నివసిస్తున్న క్రమంలో కూలి పని చేసుకుంటూ కష్టపడుతూ స్వయం కృషితో డిగ్రీ వరకు విద్యను చదువుకుని ఉద్యోగం చేసి తాతయ్య అమ్మమ్మలకు ఆసరాగా ఉందామని అనుకున్న సమయంలో మరోసారి దురదృష్టం కంటి వ్యాధితో భవిష్యత్తు అంధకారంలోకి మారింది. గత ఐదు సంవత్సరాల క్రితం గ్లూకోమా వ్యాధితో బాధపడుతూ కంటి నరాలు దెబ్బతినడంతో మొదట కంటిచూపు సన్నగిల్లడంతో బంధువల స్నేహితుల సహకారంతో వైద్య పరీక్షలు చేయిం చుకుని శాస్త్ర చికిత్స చేయించు కునే స్థోమత లేక గ్లూకోమా వ్యాధితో బాధ పడుతూ అమ్మమ్మకు తాతయ్యలకు భారమ వుతున్న క్రమంలో రెండుకన్నులు ఒకదాని తర్వాత ఒకటి కంటి చూపులు కోల్పోయి పూర్తి



అంధుడుగా మారిపోయారు. స్నేహితుల బంధువుల సహకారంతో ఒక్కన్ను ఆపరేషన్ చేసిన ఫలితం లేకుండా పోవడంతో ఆవేదన గురై అమ్మమ్మ తాతయ్యలకు అండగా ఉండలేకపోతున్నాను ఆవేదన ఇంట్లోనే ఒంటరి జీవితాన్ని అనుభవిస్తున్న ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి సామాజిక సేవకులు మానవత్వం కలిగిన స్వచ్ఛంద సంస్థల సహాయం కోసం అప్పన్న హాస్తం కోసం గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ ఆంధుడిని ఆదుకోవాలని ప్రభాతవార్తతో వేడుకున్నాడు.

# ఘనంగా అనాథ ఆశ్రమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండలోని సుబేదారి అనాధ ఆశ్రమ హాస్టల్‌లో ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. పాఠశాలలో 1979-80లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు 35 ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు. సుమారు 100 మంది పూర్వ విదాయర్థులు తమ స్నేహితులతో కలిసి వచ్చి అప్యాయంగా పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు



చేసుకున్నారు. అనంతరం హాస్టల్‌లో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రతి జిల్లాకు ఒక అనాథ ఆశ్రమ హాస్టల్ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి రవీందర్, శనిగారపు సురేష్, వెంకటేష్, రంజిత్‌కుమార్, పి.వెంకన్న, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

## -జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త :*

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య కోరారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18నుంచి 25వ తేదీవరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల స్క్రూటినీ, 29వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు. వరంగల్ 15 ఎస్సీ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లలో ఓటరు జాబితా సవరణ తుదిఓటరు జాబితా ప్రకారం 18లక్షల 16వేల 543మంది ఓటర్లు 977మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుజాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితలో లేనివారు ఏప్రిల్ 15వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

**-ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని ఎన్నికల నిర్వహణకు పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు..:**

సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణకు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో అవసరమైన మేర పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్‌కు రెండు కిలోమీటర్ల




రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్‌యూనిట్లు, వివిప్యాట్లు అందుబాటులో ఉన్నాయని, ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెకింగ్ పూర్తయ్యిందని, పోలింగ్ సిబ్బంది మొదటి, రెండవ తుది రాండమైజేషన్ పర్లామెంట్ పరిధిలో ఉన్న మొత్తం ఎన్నికల సిబ్బంది తీసుకొని చేయడం జరుగుతుందన్నారు.

**-ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు..:**

ఎన్నికల కమషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటినుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిసునందని, మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారాలు చేయడంపూ చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనస్థలాల్లో పోలింగ్ కేంద్రాలకు వందమీటర్ల పరిధిలో నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘునపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ సర్వేలెన్స్ బృందాలను, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ ఇతర కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950టోల్ ఫ్రీ నంబర్, 0870 2530811 కాల్‌సెంటర్ నంబర్‌ద్వారా సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చునన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24గంటల కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని, సి విజిల్ యాప్‌లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన వంద నిముషాల గడువులో అధికారులు క్షేత్రస్థాయిలోకి చేరుకుని ఫిర్యాదులు చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్‌ప్రెస్ ఫోన్‌నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నియమావళి ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిథ్య చట్టం 1951ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు.

**-కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నికలు నిర్వహిస్తాం..: సీపీ అంబర్‌కిషోర్ ఝూ**

భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాల్గవ విడత పోలింగ్‌జరుగుతుందని, అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నికలు నిర్వహిస్తామని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోఅవసరమైన మేర చెక్‌పోస్టుల ఏర్పాటు, 24గంటలపాటు నిఘా ఉంచామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దన్నారు. ప్రతీరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలుసమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాని, డీఆర్వో శ్రీనివాస్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కోతుల నడుమ సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాలకు కరెంట్‌కు అంతరాయం

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 18న సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టీఎస్ ఎన్పిడీసీఎల్ ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. కోతుల నడుమ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఎల్కతుర్తి మండల పరిధిలో కోతులనడుమ, శాంతినగర్, వల్బాపూర్, వీరనారాయణపూర్, పెంచికలపేట ప్రాంతాల్లో మద్యహన్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా అవుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినియోగ దారులకు ముందస్తు తెలియచెయ్యడం జరుగుతుందని ఎఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

# విరగ భూసిన మోతుకు పువ్వు ఎన్నో ఔషధాలకు నిదర్శనం

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల పరిధిలోని రగామాలలో మొత్క పువ్వు విఫరీతంగా పూసింది. ఈ సీజన్‌లో అనగా శివరాత్రి హోలీ పండుగకు పువ్వు పుయ్యడంతో రైతులు ప్రజలు ధంచుకొని హోలీ ఆడుకోవడం సంబరాలు చేసుకోవాడం ఆనవాయితీగా వస్తోంది. హోల పండుగకే కాకుండా ఈ పువ్వును ఆయుర్వేద ఔషధాలకు కూడా వాడుకుంటున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. మోతు పువ్వుతో ఎన్నో ఔషధాలు ఉన్నప్పటికీ మోత్కు పువ్వును.. చూడగానే ముచ్చట వస్తుందని రైతుల తెలియజేస్తున్నారు. మోత్కు పువ్వు కనిపియ్యగానే హోలీ పండుగ వచ్చిందని గ్రామీణ ప్రాంత వాసులు తెలుసుకుంటారు. మోత్కు పువ్వును తేప్పుకొని ఉడుకబెట్టి సున్నం కలిపితే ఇంట్లోని కడుపలకు, కలర్‌లాగా సంవత్సరం దాకా వాడుకోవచ్చని, అలాగే వివిధ రకాల ఔషధాలను చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అలాగే శివరాత్రి రోజున మోత్కు పువ్వును, మారేడు కాయలు, ఆకులు, మామిడి ఆకులు శివును ముందు పెట్టి పూజలు కూడా ఏఆర్పటు చేసుకొని పూజలు కూడా చేస్తున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా మోత్కు పువ్వు ప్రత్యేక ఆకర్షణగదా నిలుస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు.

# నామినేటెడ్ పదవుల జాతర

## -కూడా చైర్మన్‌గా ఇనుగాల

## -జంగాకు ఆయిల్ సీడ్స్, గోవర్స్...

## -బెల్లయ్యనాయక్‌కు గిరిజన కోఆపరేటివ్

## -పాడెం వీరయ్యకు ఫారెస్ట్ డెవలప్మెంట్

## -అయితకు స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ సంస్థ

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్టీ కోసం పనిచేసిన నేతలను కాంగ్రెస్ అదిష్టానం గుర్తించింది. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ శాసనసభ నియోజకవర్గాల నుంచి పార్టీ టికెట్ ఆశించి నిరాశ చెందిన నేతలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించింది. శనివారం రాత్రి 37 కార్పొరేషన్లకు చైర్మన్‌లను నియమిస్తూ ఉత్వర్వులు విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ముఖ్య నేతలకు పార్లమెంట్ ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులు దక్కాయి. వీరిలో ప్రధానంగా పరకాల, వరంగల్ పశ్చిమ, మహబూబాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశించిన ఇనుగాల వెంకట్రాంరెడ్డి. జంగా రాఘవరెడ్డి, బెల్లయ్యనాయక్ తదితరులు ఉన్నారు.

# లక్ష్మీదేవిపేటలో రోడ్డుపైన లోతైనా గుంత

**గుంతలతో ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు**

**రెండేళ్లుగా పట్టించుకోని పాలకులు, అధికారులు**

**గుంతలను పూడ్చాలని స్పెషలాఫీసర్‌కు గ్రామస్తుల విజ్ఞప్తి**

*వెంకటాపూర్, మార్చి 17, (ప్రభాతవార్త) :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ప్రధాన రహదారిపైన ప్రమాదభరితంగా ఉన్న లోతైన గుంతతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండేళ్ల క్రితం గ్రామానికి చెందిన ఓ ఇంటి యజమాని నల్ల కనెక్షన్ తీసుకున్నప్పుడు రోడ్డుకు అడ్డంగా ఏర్పడ్డ ఈ గుంత కొద్ది కొద్దిగా పెద్దగై ప్రజలు నడువాలన్న, వాహనాలు వెళ్లాలన్న తీవ్ర అసౌకర్యంగా ఉంది. రోడ్డుపై ఏర్పడ్డ గుంతను పూడ్చి ప్రజలకు సౌకర్యం చేయాల్సిన గ్రామపంచాయతీ పాలక మండలి గాని, అధికారులు గాని పట్టించుకోలేదు. గ్రామ ప్రజలు రోడ్డుపైన ఉన్న గుంతను పూడ్చాలని కోరినా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ప్రస్తుతం సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియడంతో స్పెషలాఫీసర్ల పాలన వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం పిచ్చి మొక్కలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. అయితే గ్రామంలో మురుగు కాల్వల శుభ్రం, పిచ్చి మొక్కలను తొలగించినప్పటికీ రోడ్డుపైన అడ్డంగా ప్రమాదభరితంగా ఉన్న లోతైనా గుంతను పూడ్చకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపైన ఉన్న గుంతలను వెంటనే పూడ్చి ప్రజలకు సౌకర్యం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

**పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిదే విజయం**

**ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారు.**

**ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్**

*ములుగు, మార్చి 17, (ప్రభాతవార్త) :*



భారతీయ జనతా పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని బిజెపి ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్ అన్నారు. ములుగు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయ పరంపర కొనసాగుతుందని తెలిపారు. భారత దేశంలో నరేంద్రమోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా ములుగు మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు గాదం కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బైకానీ మహేందర్, కొత్తపల్లి విజేందర్, ఉపాధ్యక్షులుగా ఏరువా పాపిరెడ్డి, పేరబోయిన హేమాద్రి, యాద సంపత్, లింగంపల్లి రవీందర్ రావు, గొంగళ్ల కట్టయ్య, కోశాధికారిగా యాట సాగర్, కార్యదర్శిగా చంద్రగిరి బిక్షపతి, మచ్చిక రవి, శ్రీలమంతుల చంద్రాచారి, ప్రచార కార్యదర్శి నల్లాని జితెందర్ రావు, మూల జగదీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుండెబోయిన శ్రీహరి, మహిళా మోర్చ అధ్యక్షురాలు బద్దుల లక్ష్మీ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్తకొండ రామన్న, దళిత మోర్చా అధ్యక్షులు మేకల రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మంత్రి సీతక్కతోనే ములుగు నియోజకవర్గ అభివృద్ధి

**రూ. 182 కోట్లతో అభివృద్ధి పనులు**

**పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**మేడారం నిర్వాహణకు రూ. 110 కోట్లు**

**మేడారం జాతర సక్సెస్‌లో మంత్రి కీలకం**

**ఇంచర్ల పీఏసీఎస్ మాజీ చైర్మన్ వేముల సమ్మిరెడ్డి**

*ములుగు, మార్చి 17, (ప్రభాతవార్త) :*



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) తోనే ములుగు జిల్లా అభివృద్ధి జరుగుతుందని ఇంచర్ల పీఏసీఎస్ మాజీ చైర్మన్, కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వేముల సమ్మిరెడ్డి అన్నారు. ములుగు మండల కేంద్రంలో ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రిగా సీతక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, వంద రోజుల పాలనలో పేదల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. ములుగు జిల్లాలో ప్రతి రెండేళ్లకోసారి జరిగే మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు మంత్రి సీతక్క రూ. 110 కోట్లు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టి జాతరను విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలను అంచెలంచలుగా నెరవేరుస్తున్నారని, ఆరు గ్యారంటీ స్కీములు అమలుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మంత్రి సీతక్క నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం లేనప్పటికీ సీతక్క నిత్యం ములుగు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించిందని సమ్మిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ములుగు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 182 కోట్లు నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ములుగు జిల్లాలో ఒక్కరోజు లోనే సీతక్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేశారని అన్నారని తెలిపారు. ఒక్క రోజులోనే జగ్గన్నపేట గ్రామంలో పుట్ట మల్లన్న ఆలయ ప్రహారీ గోడ, సీసీ రోడ్ రూ. 10 లక్షల నిధులతో నిర్మాణానికి, గుంటూరు పల్లి లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. కాశిందేవిపేటలో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 10 లక్షలతో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్, 10 లక్షలతో రామాలయం, 10 లక్షలతో ప్రహారీ గోడ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. జంగాలపల్లి లో రూ. 5 లక్షలతో పెద్దమ్మ గుడి నుండి స్మశాన వాటికకు సిసి రోడ్, 5 లక్షలతో మజీదు కాంపౌండ్ వాల్, మహిళ కమ్యూనిటీ హాల్ ప్రారంభం, ఇంచర్ల గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్డు, బీరన్న గుడి కాంపౌండ్ వాల్, అంగన్‌వాడీ మరమ్మతులకు నిర్మాణానికి, ములుగు పట్టణ కేంద్రంలో 10 లక్షలతో మహిళా కమ్యూనిటీ హాల్, 8 లక్షలతో హమాలీ కమ్యూనిటీ హాల్, 5 లక్షలతో ఒడ్డెర వాడలో హనుమాన్ గుడి కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన చేశారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని బుర్గుపేట చెరువు మత్తడి లో లెవల్ బ్రిడ్జిపై రూ. 1 కోటి 15 లక్షలతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రారంభం చేసిందని సమ్మిరెడ్డి వివరించారు. మంత్రి సీతక్క ఆదేశం మేరకు 150 కోట్ల రూపాయల నిధులతో గ్రామాలలో నీటి వనరులు పెంచడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారని, ములుగు నియోజకవర్గంలో రూ. 15 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణంకు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు.




## బీసీ సమాజ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ల ఆవిష్కరణ

**బీసీలు రాజ్యాధికారం సాధించాలి**

**బీసీ సమాజ్ స్టేట్ వైస్ ప్రసిడెంట్ ఏ.దేవేందర్**

*ములుగు, మార్చి 17, (ప్రభాతవార్త) :*



చట్ట సభల్లో బీసీలు రాజ్యాధికారం కోసం సంఘటితంగా పోరాడాలని బీసీ సమాజ్ స్టేట్ వైస్ ప్రసిడెంట్, కుమ్మర్ల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆశాడపు దేవేందర్ అన్నారు. కుమ్మర్ల సంఘం జిల్లా కార్యాలయంలో ఆశాడపు దేవేందర్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ క్యాలెండర్, కుమ్మర్ల సంఘం క్యాలెండర్‌లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశాడపు దేవేందర్ మాట్లాడుతూ బీసీలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదగాలని ఆయన సూచించారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని, ఏ రాజకీయ పార్టీ అయినా రాజకీయంగా జనాభా దామాష ప్రకారం టికెట్‌లు కేటాయించాలని అన్నారు. కుమ్మర్ల తో పాటు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి ఆదుకోవాలని ఆశాడపు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కార్పోరేషన్ కు కోట్లాది రూపాయలు కేటాయించి వారి సంక్షేమానికి కృషిచేయాలని ఆయన తెలిపారు.

## గాండ్ల కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాము**

*వెంకటాపూర్, మార్చి 17, (ప్రభాతవార్త) :*



గాండ్ల కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాము అన్నారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గం సమావేశంలో 16 కులాలకు కార్పోరేషన్ లు ఇచ్చి అన్ని కులాలను ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. గాండ్ల తెలికులు గానుగల ద్వారా నూనె తీసి అమ్మేవారమని, ప్రస్తుత సమాజంలో యంత్రముల ద్వారా నూనె ఉత్పత్తి జరుగుతున్న సందర్భంగా కులవృత్తి అంతరించి పోయి చాలా మంది నిరుపేదలుగా ఉండి కడు పేదరికంలో మగ్గుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 4 లక్షల 50 వేల మంది గాండ్ల కులస్తులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు.

## రామప్ప జర్నలిస్టు సొసైటీ ఏర్పాటు

*వెంకటాపూర్, మార్చి 17, (ప్రభాతవార్త) :*





వెంకటాపూర్ మండలంలో రామప్ప జర్నలిస్టు సొసైటీ ఏర్పాటు ఆదివారం జరిగింది. సొసైటీ అధ్యక్షులుగా బేతి సతీష్, ప్రధానకార్యదర్శిగా పిల్లలమర్రి శివలు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. గౌరవ అధ్యక్షులుగా రామిడి కృష్ణారెడ్డి, కోశాధికారి నూనె నరేష్, ఉపాధ్యక్షులు కేతిరి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా ఒద్దుల మురళి, కార్యవర్గ సభ్యులు గునిగంటి హరీష్, దండెపల్లి సారంగం, మామిడి శెట్టి ధర్మతేజ, గోరంట్ల విజయ్ కుమార్, ఎండీ. రఫీ, అలుగొండ రమేష్, పిల్లలమర్రి రాము, గట్టు ప్రశాంత్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## పనిచేయని లిఫ్ట్ ఇరిగేషన్.. ఎండుతున్న వరిపంటలు

### ఆందోళనలో రైతులు.. పట్టించుకోని అధికారులు

**చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త**

రైతన్నలకు కల్పతరువుగా ఉన్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ పాడైపోవడంతో ఎండుతున్న పంటలను చూసి రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. ఎంతో లక్ష్యంతో చేపట్టిన ఎత్తిపోతల పథకం నిరూపయోగంగా ఉండటం రైతన్నలకు కంట తడి పెట్టిస్తుంది. కాగా పాఖాల వట్టెవాగులో వృదాగా పోతున్న నీటిని పంట పొలాలకు మళ్లించి చెరువులు నింపేందుకు గాను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలానికి నాలుగు ఎత్తిపోతల పథకాలను నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట గ్రామ సమీపంలో పాకాల వట్టెవాగు వద్ద వర్షమున్నేరు వాగు ఎత్తిపోతల పథకంలో పైప్‌లైన్‌తో పాటు పైపుల నిర్మాణం చేపట్టారు. ఈ ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాంత రైతులు ఆధారపడి ఉంటారు.

**-పక్షం రోజులుగా పనిచేయని లిఫ్ట్ ఇరిగేషన్....**

కాగా ఎప్పటిలాగానే ఈ ఏడాది సైతం రబీ సీజన్‌లో రైతన్నలు వరి పంటలు సాగు చేశారు. కోపాకుల చెరువు ఆయకట్టుతో పాటు పాఖాల పరివాహక ప్రాంతం ఎత్తిపోతలు రైతులకు కొండంత అండగా నిలుస్తుంది. ఇందులో భాగంగానే రైతులు వరి పంటలు సాగు చేయగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సుమారు 40 ఎకరాల్లో వరి పంటలు సాగయ్యాయి. కాగా పక్షం రోజులుగా లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయడం లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

**-ఎండుతున్న పంటలు.. రైతుల ఆందోళన....**

కాగా లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఆధారపడి ఉన్న వరిపంటలకు సాగునీరు అందకపోవడంతో రైతన్నలు దిగాలు పడుతున్నారు. ఏపుగా పెరుగుతున్న వరి పంటలు క్రమేనా నీళ్లు లేక ఎండిపోతున్నాయంటున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పాడై రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదంటున్నారు. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రస్తుతం నిరుపయోగంగా ఉందంటున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నారు తప్పా పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు.

**-పట్టించుకోని అధికారులు....**

లిఫ్ట్ ఇరిగేషన్ పాడై రోజులు గడుస్తున్నా



సంబంధిత అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కాని పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండగా సాగు జలాలు అడుగంటి పోతున్నాయంటున్నారు. మరికొద్ది రోజులు ఇలానే ఉంటే పంటలన్ని చేతికందకుండా పోతాయంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మరమ్మత్తులు చేపట్టి పంటలకు సాగునీటిని అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఐటి శాఖ మంత్రికి రుణపడి ఉంటాం

### రెడ్డి గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో

### మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కాళేశ్వరం(మహాదేవపూర్), మార్చి 17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, పార్టీ కార్యాకర్తలకు అండగా ఉండి పార్టీలో వివిధ హోదాలో ఎదిగి ఐటి, పరిశ్రమల మరియు శాశనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీను బాబు ప్రోద్బలంతో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డికి మహదేవపూర్ మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీపాద చౌక్ వద్ద దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచి పెట్టారు అనంతరం బాణాసంచా కాల్చి పెద్దెత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు కోట రాజబాబు, పిఏసిఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి ఎంపిపి రాణిబాయి రామారావు, జడ్పిటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, పలిమెల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చిన్నాన్న, రాంమోహన్ రావు, వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అయిత తిరుపతి రెడ్డి, పోటు మల్లారెడ్డి, సల్ల కేశవరెడ్డి, కోట సమ్మయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు పోలు మొండయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి ఆర్‌ఎంపీల సంఘం నాయకులు దొడ్ల అశోక్, రమేష్ రెడ్డి, యూత్ నాయకులు కడార్ల నాగారాజు, హరీష్, సురేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రణయ్, సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య, మైనార్టీ నాయకులు ఎజాస్, నాయుమోద్దీన్, బాపు, మోతే సమ్మయ్య, కృష్ణ మోహన్, సత్తిరెడ్డి, కుమ్మరి మల్లయ్య, శంకర్ మహిళా కాంగ్రేస్ పార్టీ నాయకురాలు పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సిలో మద్యం మాఫియా ఆర్థిక దోపిడి

### మద్యంషాపు,బెల్ట్ షాపుల్లో ఆధిక ధరలకు మద్యం అమ్మకాలు

### బెల్ట్ షాపులకు మాత్రమే మద్యం సరపరా,బెల్ట్‌షాపుల్లో కోనాల్సిందే

### అబ్కారిశాఖ ఆధికారుల పర్యవేక్షణ,చర్యలు శూన్యం






**ప్రభాతవార్త కన్నాయిగూడెం మార్చి18**

ఏజెన్సి మారుమూల కన్నాయిగూడెం మండలంలో కరుడుగట్టినా మద్యం మాఫియా మండలప్రజలను నిట్టానిలువునా ఆర్థిక దోపిడి చేస్తున్నారు.మండలంలో మద్యం షాపు యాజమానులు, ప్రభుత్వ ఆధికారుల అండదండలతో రెచ్చిపొయి,ఆధిక రేట్లు పెంచి విక్రయిస్తూ మద్యంను బెల్ట్‌షాపుల్లోకి తరలిస్తున్నారు.దింతో బెల్ట్ షాపు నిర్వహకులు 24 గంటలు మద్యం అత్యధిక రెట్లకు విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతూ మండల ప్రజలను ఆర్థికంగా చిదిమేస్తూన్నారు. అంతేకాకుండ రాత్రి,పగలు తేడాలేకుండ బెల్ట్ షాపుల్లో కల్తీమద్యం,కల్తీసార అమ్మడం వలన ఏజెన్సి మండల ప్రజలు మద్యం సేవించి,తిద్ర ఆరోగ్య సమస్యల బారినపడి,మృత్యువాతపడి వారి కుటుంబలు రోడ్డున పడుతున్నాయి.వారి పిల్లల బంగారు భవిష్యత్ చిదిమినా విస్తారిలావుతుంది.

అలాగే మండలంలోని యువత మద్యం సేవించడానికి అలవాటుపడి జీవితాన్నిచదువులను నాశనం చేసుకోవాడమే కాకుండ వారి ఆరోగ్య ప్రమాణలు దెబ్బతింటున్నాయి,దీనికి గల కారణం ఏజెన్సి మండలంలో మద్యం షాపు ఏర్పాటు చేయడంతో పాటు,విచ్చలవిడిగా వెలుస్తున్నా బెల్ట్ షాపులని మండల ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో అధిక ధరలకు అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తూ మండల ప్రజల ఆర్థిక వ్యవస్థ ను కోల్లగోడుతుంటే మండలంలోని ప్రజా ప్రతినిధులు,ఆధికారులు,పెదవి విప్పక పోవడం లో అంతర్యం ఏమిటాని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారం చుస్తుంటే కంచే సేనును మేస్తుందా, కాకులను కొట్టి గద్దలకు పేడుతున్నారా అనే అను మానాలు రెకేత్తిస్తున్నాయి.. మండలంలో మద్యం అక్రమ అమ్మకాల్లో అనేక దుష్పారిమానలు చోటుచేసుకుంటున్నాయి,పేద ప్రజల ఆర్థిక వ్యవస్థను మద్యం మాటునా దోపిడి చేస్తూ,వారి ఆరోగ్య,విద్యార్ధుల విద్యా,కుటుంబ జీవన ప్రమాణలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేస్తున్నా మద్యం షాపు నిర్వహకుల పై కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు తిద్ర స్థాయిలో మండిపడుతున్నారు. కన్నాయిగూడెం మండలంలో మద్యం షాపును, తక్షణమే బెల్ట్ షాపులను తోలగించాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబదిత అబ్కారి శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలు గమనించాల్సనా అవసరం ఎంతనా ఉంది.




## పది పరీక్షలకు సర్వం సిద్ధం: ఎంఇవో రత్నమాల

**చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త**

పది వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంచార్జి మండల విద్యాశాఖాధికారిని రత్నమాల అన్నారు. ఈ మేరకు పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుండి జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం 9 ఉన్నత పాఠశాలలకు గాను 338 మంది విద్యార్థులు ఏడాది పరీక్షలు రాయనున్నారన్నారు. మొత్తం చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 128మంది విద్యార్థులు 7 ఇన్విజిలేటర్లు, అమీనాబాద్ మోడల్ పాఠశాలలో 209 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా 10మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. అలాగే ఇద్దరు డిపార్టుమెంట్ అధికారులు మరో ఇద్దరు ఛీఫ్ సూపరిండెంట్‌లు పరీక్షల విధుల్లో పాల్గొననున్నారన్నారు.

**పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు....**

పది పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఇవో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పూర్తి సీసీ నిఘా కెమెరాలు ఉంటాయన్నారు. అలాగే విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మనోధైర్యంతో పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఇందుకు రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన నియమ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు సాగునీటి వసతి అందుబాటులో ఉంటాయన్నారు. వీటితో పాటే ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు కొనసాగుతుందన్నారు.

## ఇంట్లో నుంచి కోడలు వెళ్లగొట్టింది..!

### గత్యంతరం లేక ఆలయంలో ఉంటున్నాం

### అధికారులు ఆదుకొని న్యాయం చేయాలి

### వృద్ధ దంపతులు పెండ్యాల రాజన్న-శ్రీదేవి ఆవేదన

**భూపాలపల్లి రూరల్, మార్చి 17 ప్రభాతవార్తః**

కొడుకుతో గొడవ పెట్టుకొని రెండేళ్లు అవుతున్న తమ కోడలు 20 రోజుల కిందట వచ్చి తమను కొట్టి ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందని భూపాలపల్లి పట్టణం మంజూర్‌నగర్ బీసీ కాలనీకి చెందిన పెండ్యాల రాజన్న-శ్రీదేవి వృద్ధదంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తన కుమారుడు పెండ్యాల నరేన్‌కు 2020లో వివాహమై ఒక కుమారుడు ఉన్నాడన్నారు. ఈ క్రమంలో రెండేళ్ల కిందట వారి కుటుంబంలో తలెత్తిన కలహాలతో గొడవలు జరిగి ఇరువురు వేరువేరుగా ఉంటున్నారన్నారు. తన కుమారుడు ఏటూర్‌నాగారంలో కార్యదర్శిగా పని చేస్తుండగా.. తాము బీసీ కాలనీలో ఉంటూ కూలీనాలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే, గత 20 రోజుల కిందట తమ కోడలు లక్ష్మీప్రసన్న వచ్చి ఇంట్లో గొడవ చేసి తమను బయటకు నెట్టేసిందని వాపోయారు. ఇంట్లోకి రానివ్వకుండా బయట గేటుకు లోపలి నుంచి తాళం పెట్టుకుంటుందన్నారు. దీంతో దిక్కుతోచన స్థితిలో ఆలయంలో తాము తలదాచుకుంటున్నట్లు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, తన కొడుకుతో గొడవలు జరగడంతో కోర్టును ఆశ్రయించగా కోర్టు విడాకులకు సంబంధించిన నోటీసు జారీ చేసిందని, అయినప్పటికి వృద్ధ దంపతలైన తమను కనీసం కనికరం లేకుండా ఇంట్లో నుంచి గెంటేసి తాను ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆలోచించి తాము తమ ఇంట్లోకి వెళ్లేలా తమకు న్యాయం చేయాలంటూ వారు వేడుకున్నారు.

## అయిత ప్రకాష్ రెడ్డికి సన్మానం

**కాళేశ్వరం(మహాదేవపూర్), మార్చి 17, ప్రభాతవార్త**

మహాదేవపూర్ భూపాలపల్లి లో ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోత్బలంతో కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి తెలంగాణ రాష్ట్ర ట్రెడ్ ప్రమోషన్ చైర్మన్గా నియమితులైన అయితే ప్రకాష్ రెడ్డినీ ఆదివారం నాడు వారి స్వగృహంలో మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి చల్ల తిరుపతి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్ శాలువాతో సన్మానించారు.



# గట్టమ్మను దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్

**స్వాగతించిన పూజారి కొత్త సురేందర్**
**ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా పూజలు**
**జడ్జీని శాలువాతో సన్మానించిన పూజారులు**
**గట్టమ్మ దేవాలయం చరిత్రను వివరించిన సురేందర్**

*ములుగు, మార్చి 17, (ప్రభాతవార్త) :*

ములుగు మండలంలోని గట్టమ్మ దేవాలయంను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాదే ఆదివారం దర్శించుకున్నారు. ఆదివాసీ గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్ స్వాగతించి, ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులు జడ్జిని శాలువాతో సన్మానించారు. గట్టమ్మ తల్లి వద్ద ఆదివాసీల సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైకోర్టు చీఫ్ జస్టిస్ గట్టమ్మ పూజారులు, ఆదివాసీ నాయకపోడు పూజారులతో ఆయన మాట్లాడి గట్టమ్మ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజారులు గట్టమ్మ తల్లి యొక్క విశిష్టతను చెపుతూ మేడారం చుట్టు ఏడు గట్టమ్మ తల్లులు ఉండడం జరిగిందని తెలిపారు. మేడారం చుట్టూ గట్టమ్మ తల్లులు పెద్దతల్లి ములుగు గట్టమ్మ అని అన్నారు. మేడారం వెళ్లే భక్తుడు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న తరువాత మేడారం వెళ్లడం జరుగుతుందని తెలిపారు. గట్టమ్మ తల్లికి భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుండి ఘట్టమ్మ పూజారులుగా ఆదివాసీ నాయకపోడులు పూజలు నిర్వహి స్తున్నారని అన్నారు. ఆదివాసీ నాయకపోడులు పాండవుల వంశస్తులకు చెందిన వారిమని హైకోర్టు జడ్జి కి వివరించడం జరిగింది. గట్టమ్మ తల్లి చాలా శక్తివంతం అని తల్లికి చీర, గాజులు, కుంకుమ భరిణి బెల్లం శాఖ అమ్మవారికి సమర్పిస్తే గట్టమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చడంలో శక్తివంతమైన తల్లి అని అన్నారు. అదేవిధంగా ఆదివాసీ నాయకపోడు పూజా రులకు మరియు జాకారం గ్రామ పంచాయతీకి చెందిన ప్రజలకు గట్టమ్మ పరిధి విషయంలో జరిగిన గొడవలను క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం జడ్జికి గట్టమ్మ గొడవలకు సంబంధించి దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఆదివాసీ నాయకపోడ్ ఆచార సంస్కృతి సాంప్రదాయం ప్రకారం అమ్మవారి



పూజలు నిర్వహిస్తూ దాదాపు 120 పైగా కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు. మేడారం జాతర సమయంలో గట్టమ్మ ఎదురు పిల్ల పండుగను లక్ష్మీదేవర్ల పూజారులతో అంగరంగ వైభవంగా నిర్వయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆకుల పుల్లయ్య, చిర్ర రాజేందర్, అరిగెల సంజీవ, ఆకుల రఘు, కొత్త రవి, కొత్త రమేష్, కొత్త సారయ్య, మొట్లపల్లి సరోజ, చిర్ర సుభద్ర, అరిగెల రఘు, మండపు నరేష్, అరిగెల పూర్ణచందర్, చిర్ర మహేందర్ తదితరులు పూజారులు పాల్గొన్నారు.

# నేడే పది పరీక్షలు ప్రారంభం

**హాజరు కానున్న 437 మంది విద్యార్థులు**
**ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా చర్యలు**
**విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి**
**ఎంఈవో సురేందర్**

*ఏటూర్‌నాగారం, మార్చి 17, (ప్రభాతవార్త):*

నేటి నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు జరగనున్న పదవతరగతి పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఎంఈవో సురేందర్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులను ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను విద్యార్థులు తమ వెంట తీసుకురావద్దని సూచించారు. ఏటూర్‌నాగారం మండల వ్యాప్తంగా 437 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందుకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఏ, బి. సెంటర్లను మరియు టి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ (స్పోర్ట్స్ స్కూల్) నందు ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జెడ్పీహెచ్ఎస్



ఎ సెంటర్ నందు 85 మంది బాలురు, 61 మంది బాలికలు, బి సెంటర్ నందు 113 మంది బాలురు, 34 మంది బాలికలు, టి.టి.డబ్ల్యూఆర్ఎస్ నందు 82 మంది బాలురు, 62 బాలికలు మొత్తం మూడు పరీక్షా కేంద్రాల్లో 437 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది మరియు స్క్వాడ్ అధికారులకు సైతం సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లేందుకు అనుమతులు లేవని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ,నిబంధనల గురించి పరీక్షా కేంద్రాల ఆవరణలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయాల్లో మూసివేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

# పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

**నీటి సమస్య ఉన్న వార్డు ల్లో బోర్ మోటార్‌ల ద్వారా నీటి సరఫరా**
**జోన్ల వారిగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లను శుద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలి..**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

వేసవిలో పట్టణ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ మునిసిపల్ అధికారులతో కలసి మున్సిపాలిటిలో మంచినీటి సరఫరా పై క్షేత్రస్థాయిలో పర్యటించి నేరుగా ప్రజలను నీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలోని 25 వ వార్డు మరియు 19 వార్డులలో సడిగాలి పర్యటన నిర్వహించి మంచినీటి సరఫరాను పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. కారల్ మార్క్స్ కాలనీ 25 వార్డ్‌ను మున్సిపల్ అధికారులలో సందర్శించి వార్డు ప్రజలను నీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో ఉండే కుటుంబ సభ్యుల సంఖ్య మరియు నీటి వినియోగం, ప్రతీ రోజు నల్లాల ద్వారా నీరు ఎంత సేపు వస్తుందననే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలో 9 లక్షల లీటర్ల నిలువ నీరు సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. నెలల్లో మూడు సార్లు మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని అన్నారు. శుభ్రపరిచిన తేదిని ట్యాంక్ ఫిల్లర్ పై వ్రాయడంతో పాటు రిజిష్టర్ లో నమోదులు చేయాలని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో జోన్‌ల వారాగా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 6 ట్యాంక్ లను వారానికొక సారి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి పట్టణ ప్రజలకు కలిషితం లేని స్వచ్ఛమైన, పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని అన్నారు. నీటి సమస్య ఎక్కువ ఉన్న వార్డులను గుర్తించి బోర్ మోటార్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. పట్టన ప్రజలకు నీటి సమస్య లేకుండా ఈ నాలుగు నెలలు మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నీటి సరఫరా చేస్తున్న క్రమంలో పైపులు ఎక్కడైనా లీకైనా, పగిలిపోయిన వెంటనే గ్రిడ్ ఇంజనీర్ కు సమాచారం అందించి తక్షణమే మరమత్తులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, టి ఏ సునీల్, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు

*మహబూబాబాద్,17,(ప్రభాతవార్త)*

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమ తేదీల వివరాలను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు గమనించి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజలు ప్రజావాణి వినతులతో రావోద్దని సూచించారు.

## నీరు లేక ఎండిపోతున్న వరి పొలం

*గంగారం, మార్చి 17, (ప్రభాతవార్త)*



మండలంలోని చింతగూడెంలో ఒ రైతుకు చెందిన వరి పొలం సాగునీరు లేక ఎండిపోతున్నది. చింతగూడెం శివారు తల్ల గుంపుకు చెందిన నకిర బోయిన చంద్రయ్య అనే రైతు తన రెండెకరాల వ్యవసాయభూమిలో వరి సాగు చేస్తున్నాడు. ఇటీవల దంచి కొడుతున్న ఎండలకు తోడు సాగునీరు లేకపోవడంతో నేల నె ర్రెలు బాసి పొలం ఎండిపోతున్నది. దీంతో చేసేదేమీ లేని నిస్సహాయ స్థితిలో ఆ పొలంలో తన పశువులను మేపుతున్నాడు. అటుగా వెళుతున్న వారికి ఆదివారం కనిపించిన ఈ దృశ్యం ఆవేదనకు గురి చేసింది. రైతు చంద్రయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సింగరేణిలో భారీగా రిక్రూట్‌మెంట్‌కు శ్రీకారం

**ఇంటర్నల్ 813 పోస్టులు**
**ఎక్స్‌టర్నల్ 327 పోస్టులు**

*భూపాలపల్లి, మార్చి17, (ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి సంస్థ మరో భారీ ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి దఫాగా ఉద్యోగాల భర్తీకి ఈనెల 6న నోటిఫికేషన్ జారీ చేసిన యాజమాన్యం కేవలం 8 రోజుల అనంతరం మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. సంస్థలో ఖాళీగా ఉన్న 327 పోస్టులకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో బయట అభ్యర్థుల కోసం, 813 పోస్టులను సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల ద్వారా భర్తీ చేసేందుకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పోస్టుల కోసం ఎప్రిల్ 15 నుంచి మే 5 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఎప్రిల్ 15 నుంచి పూర్తి వివరాల కోసం సింగరేణి సంస్థ వెబ్‌సైట్‌ను చూసుకోవాలని పేర్కొంది. ఇంటర్నల్ పోస్టుల కోసం ఈనెల 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని వెల్లడించింది. పూర్తి వివరాల కోసం మార్చి 20వ తేదీ నుంచి సింగరేణి వెబ్‌సైట్‌లో చూడవచ్చని తెలిపింది. నేరుగా భర్తీ చేసే ఉద్యోగాల్లో ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో ఈ అండ్ ఎం మేనేజ్‌మెంట్ ట్రైనీ 42, సిస్టమ్ మేనేజ్‌మెంట్ ట్రైనీ 01, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ద్వారా జేఎంఈటి జూనియర్ ఇంజనీరింగ్ ట్రైనీ 100, మెకానిక్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ 09, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ 24, ఫిట్టర్ ట్రైనీ 47, ఎలక్ట్రీకల్ ట్రైనీ 98 భర్తీ చేస్తారు. సింగరేణిలో ఉద్యోగం చేసే వారి కోసం ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో మైనింగ్ గ్రాడ్యూయేట్ ట్రైనీ 22, అండర్ మేనేజర్ 20, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 06, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ కోసం జూనియర్ అసిస్టెంట్ 360, జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ 100, ట్రైయిని అసిస్టెంట్ ఫోర్‌మెన్ (మెకానిక్) 10, అసిస్టెంట్ ఫోర్‌మెన్ (ఎలక్ట్రికల్) 25, ట్రైయిని ఫిట్టర్ 123, ట్రైనీ ఎలక్ట్రిషియన్ 133, ట్రైనీ వెల్డర్ ట్రైనీ పోస్టులు 14 లను భర్తీ చేయనున్నారు. పోస్టులన్నీ వ్రాత పరీక్ష ఆధారంగా పూర్తి మెరిట్ ఆధారపడి నియమించుటకు సింగరేణి సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది.

## బీజేపీలో చేరిన అరూరి

**మొదటి పేజి తరువాయి :**

కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. అరూరి బీఆర్ఎస్ ఆయన వీడనున్నారనే ప్రచారం తర్వాత ఇటీవల మాజీ మంత్రి దయాకర్‌రావు, ముఖ్యనేతలు ఆయన్ను బుజ్జగించారు. అధినేత కేసీఆర్ దగ్గరకు తీసుకెళ్లి సముదాయించినా ఫలితం లేకపోయింది. కాగా, అరూరి రమేష్ వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. బీజేపీ అధిష్టానం ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చిందని, ఈ క్రమంలోనే ఆయన బీజేపీలో చేరినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్కొక్కరు కారు దిగి ఇతర పార్టీలో చేరుతున్నారు. బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న వరంగల్ నుంచి వరుస షాకులు తాకుతున్నాయి.

# రాజకీయ నాయకులు ఎన్నికల నియమావళి పాటించాలి

మొదటి పేజి తరువాయి :

నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, 15వరంగల్ ఎస్సీ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణితో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా, ఎన్నికల నియమావళిపై సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ 15 ఎస్సీ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్ లలో ఓటరు జాబితా సవరణ తుదిఓటరు జాబితా ప్రకారం 18లక్షల 16వేల 543మంది ఓటర్లు 977మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుజాబితాలో తమ పేరు సరి చూసు కోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు ఎన్నికల నియ మావళిని ఉల్లం ఘనకు పాల్పడరాదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రా లలో ఓటర్లు ఎలాంటి ఇబ్బం దులు తలెత్త కుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగు తుంద న్నారు. ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరా లను తెలియ చేయాలని తెలిపారు. ఎన్ని కల నియ మావళి ప్రకారం కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లం ఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందిం చడం జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎనినకలకు సంబంధించి ఎలాంటి కార్యక్ర మాలు చేపట్టే ముందు సంబంధిత ఏఆర్ఓ అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి 95లక్షల రూపాయల వరకు ఖర్చుపరిమితి ఉందని, ప్రతీపైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంటన తీసి అందులోనే నుంచే ఖర్చు చేయాలని, ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వ హించాలని తెలిపారు. ఎన్నికల ప్రచార అను మతులకు కొరకు కలెక్టరేట్‌లో నెలకొల్పిన సువిధ సెల్‌కు లిఖితపూర్వకంగా కనీసం 72గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని, అన్ని అనుమతులు సువిధ ద్వారానే జరుగు తాయని తెలిపారు. సమావేశంలో డీఆర్వో శ్రీనివాస్, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవ్‌రెడ్డి, ఆర్డీవో దత్తు, కృష్ణవేణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# రూ.560 కోట్లతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి

మొదటి పేజి తరువాయి :

శివాల యాలు, రామాలయాలు, ఆంజనేయ గుడులు, అభివృద్ధి చేపడుతున్నారు. గడిచిన పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్నట్లు, ఇటువంటి పనులన్ని ఇప్పుడు చేస్తున్నారు. కాటా పురంలో మసీద్ చుట్టూ ప్రహరీ గోడ, తంబా పురంలో శివాలయం అభివృద్ధి, కాటాపురం ఏరియా పరిధిలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా కామా రంలో హనుమాన్ గుడి అభివృద్ధికి చేయూత నిస్తున్నారు. ఏటూరునాగారం, చెరుపాక రోడ్లలో జంపన్నవాగుపై వంతెన మర మ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.



**-గౌరారం ప్రాజెక్టు .. ఐటిడిప ద్వారా పనులు**

నర్సా పురం సమీపంలో గౌరారం వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. గ్రామస్తులకు ఈ వాగు నీళ్ళ పారకంతో దామెర వాయి, కాటాపురం, నర్సా పురం, జగ్గారం, గంగారం, చెరువుల్లోకి వెళ్ళి నిండు తున్నాయి. వర్షాకాలం పంట సాగుబడి కలుగు తుంది. ఈ వాగు నీళ్ళు వృధాగా పోతున్నాయి. ఆనకట్ట కట్టినట్లు అయితే 8 గ్రామాలలో ఖరీఫ్, రబ్బీ సీజన్‌లలో రెండు పంటలు సాగు చేయవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఈ విధమైన వ్యవసాయ అభివృద్ధికి సాధ్యమవుతుంది. గడిచిన 40 ఏండ్ల కాలంగా వ్యవసాయం కుంటుపడింది. ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తెచ్చారు. తప్పకుండా నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. దీంతో ఈ ఏరియాలోని 8 గ్రామాలలో నెలకొన్న వ్యవసాయ సమస్యలు పరిష్కారం అవుతాయి. అంతేకాకుండా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు.






**-ఇంటిల్లిపాదికి ప్రభుత్వ సహాయం**

ఇంటింటికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. తహసిల్దార్‌ల చేతులమీదుగా ఈ చెక్కులను ఇచ్చారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ, అనారోగ్యానికి గురైన అనేకమందికి సీఎం సహాయ నిధులను ఇచ్చారు. 110 కుటుంబాలకు ఆర్థిక సహాయం జరిగింది. తహసిల్దార్ తోట రవీందర్‌చే చెక్కుల పంపిణీ చేశారు. 1200ల కుటుంబాలకు సోలార్ దీపాలు, త్వరలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని తెలిపారు. 30 ఏండ్లుగా ఏ ప్రభుత్వం చేయనిధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇక నుంచి గ్రామాల్లో సమస్యలు లేకుండా పోతాయని అన్నారు.

## వరంగల్ వార్త

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ (కోడ్) ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజా వాణి కార్యక్రమ తేదీల వివ రాలను ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత వెల్లడించడం జరుగు తుందని అన్నారు. కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ కోరారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త :

ఈనెల 18 (సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమైన ఉన్నందున రద్దు చేస్తున్నట్లు ఈవిషయాన్ని గమనించి జిల్లాలోని ఆయా గ్రామ, మండల, నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ కోరారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త-సుబేదారి:

సోమవారం హనుమకొండ జిల్లాలో జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలి పారు. పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అములో ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలక్షన్ అనం తరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం జరుగు తుందని తెలిపారు.



# పాట సామాజిక ఉద్యమానికి బాట

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి ప్రజల్లోకి తీసుకుపోవడానికి పాట ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్‌రావు ఆధ్వర్యంలో తయారు చేసిన సామాజిక ఉద్యమాల పాటల సీడిని శివనగర్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాట ఎంత కీలకంగా ఉద్యమానికి సహకరించిందో బీసీ సామాజిక ఉద్యమాలకు ఆరె కుల సంక్షేమానికి కూడా అంజన్‌రావు ఆధ్వర్యంలో తయారైన పాటలు కూడా ఉద్యమానికి సహకరిస్తాయని అభిప్రాయపడ్డారు. ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజి మాట్లాడుతూ ఆరె కులము రాష్ట్ర స్థాయిలో బీసి జాబితాలో ఉన్నప్పటికి కేంద్రంలో ఓబీసీ జాబితాలో లేకపోవడం వలన ఆరె కులానికి తీవ్ర నష్టం జరుగుతుంది. కాబట్టి ఆరెకుల హక్కుల పరిరక్షణ



కోసం సంక్షేమానికి వివిధ రూపాలలో సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరిశేషు, మాట్లాడుతూ పాటలు సాహిత్యం ద్వారా వెనుకబడిన వర్గాలను చైతన్యం చేయటం వలన వారి సమస్యలకు పరిష్కారం దొరకుతుందని అభిప్రాయపడ్డారు. సోమిడి అంజన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమాలకు సంబంధించిన మూడు పాటలను విడుదల చేయటం జరిగింది. బహుజన కళాకారులు ఆరెకుల సంఘం నాయకులు వివిధ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## శ్రీసోమేశ్వర స్వామికి వెండికలశం సమర్పించిన భక్తులు



**పాలకుర్తి, మార్చి17 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారికి రూ.40వేల విలువైన 500గ్రాముల వెండి కలశంను ఆదివారం భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మ ప్రసన్న తెలిపారు. పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన పొన్నాల వీరయ్య చంద్రకళ కుటుంబ సభ్యులు శోభన్‌బాబు, స్పందన, గణేష్ గీత, సతీష్ రమాదేవిలు స్వామివారికి వెండి కలశం సమర్పించినట్లు ఈవో తెలిపారు.

## వివేకానంద సేవాసమితి ట్రస్టు ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ



**జనగామ టౌన్, మార్చి17 ప్రభాతవార్త :**
పర్యావరణాన్ని పరిరక్షించకపోతే మన మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వివేకానంద సేవాసమితి ట్రస్టు ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ అన్నారు. ఆదివారం వివేకానంద సేవా సమితి జనగామ జిల్లా కార్యాలయంలో వివేకానంద సేవాసమితి ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పండ్ల మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జనగామ మండలపరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన వారికి మొక్కలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ట్రస్టు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈరోజు మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణం పరిరక్షించడం మనయొక్క బాధ్యత అని, పర్యావరణంను పరిరక్షించకపోతే రాబోయే రోజుల్లో ప్రమాదకరస్థితిలో మన మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రకృతితో మమేకమై జీవించాలని ప్రకృతికి హాని కలిగే కార్యక్రమాన్ని ఎట్టిపరిస్థితుల్లో చేయకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరెడ్డి, గుగ్గిళ్ల మహేశ్, రవికుమార్, రాజు, బాల్‌నర్సయ్య, సత్యనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారా మచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండు గగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయి ద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు.

## గుడిసెవాసుల పోరాటాన్ని సందర్శించిన సీపీఎం రాష్ట్ర నాయకులు



**బచ్చన్నపేట, మార్చి17 ప్రభాతవార్త :**
మండలంలోని చిన్నరాంచర్ల గ్రామ శివారులోగల 174 సర్వే నంబర్లు నిరుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని సాగిస్తున్న పోరాటానికి సీపీఎం తెలంగాణ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 174సర్వే నంబరు భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమిలో మండలంలోని అర్హులైన ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసు కుంటుంటే పోలీసులు గుడిసెవాసులను విచక్షణ రహితంగా మహిళలను చూడకుండా వారిపై విరుచుకపడడం సరైంది కాదన్నారు. మండల తహసీల్దార్ మహిళా ఉద్యోగి అయ్యికూడా మహిళలపట్ల కర్కశంగా సాటి మహిళలపై పైదలపై దగ్గర ఉండి కొట్టించడం హేయనీయం అన్నారు. అదేవిధంగా పోలీసు ఉన్నతాధికారులు దగ్గరుండి ఇలాంటి చర్యలను చేపట్టడం మంచిపద్ధతి కాదన్నారు. జనగామ ఏసీపీ, నర్మెట సీఐ, ఎస్ఐలపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. 174సర్వే నంబర్‌లో ఉన్న 8.16గుంటల భూమి రెవెన్యూ కోర్టు పూర్తిగా ప్రభుత్వ భూమి అని తీర్పునిచ్చిన అట్టి ఆర్డర్ కాపీని బచ్చన్నపేట తహసీల్దార్ హైకోర్టుకు అందించడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పటికైనా సర్వేనంబర్ భూమినినిరుపేదలకు పంచాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, భూసాధన కమిటీ కన్వీనర్ పర్వతం నరసింహులు, రామగళ్ల అశోక్, మిన్నలాపురం ఎల్లయ్య, వెంకటవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

## విద్యుత్ నియంత్రికల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**తరిగొప్పుల, మార్చి17 ప్రభాతవార్త :**



విద్యుత్ నియంత్రికలోని రాగివైరు దొంగతనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అయ్యల శ్వేత అన్నారు. ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ గత కొద్దికాలంగా విద్యుత్ నియంత్రికాలు అందులోని రాగి తీగ దొంగతనానికి గురవుతున్నాయని, వ్యవసాయానికి నీరు అందించే ట్రాన్స్‌ఫార్మర్ రాగితీగ చోరీలకు గురికాకుండా విద్యుత్ సంస్థకు ఆర్థిక నష్టం కలగకుండా రైతు సోదరులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, అనుమానాస్పదంగా పొలాల వద్ద ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్ 100కాల్ చేసి సంప్రదించగలరని, ఈ విధంగా రైతులు సహకరించడం వల్ల విద్యుత్ నియంత్రికల కాపర్ వైరు దొంగలపాలు కాకుండా ఉంటుందని అన్నారు.

## కొమ్మూరికి దేవత మూర్తుల ప్రతిష్టల ఆహ్వానపత్రిక అందచేత



**తరిగొప్పుల, మార్చి17 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో ఏప్రిల్ 4,5,6 తేదీలలో చెన్నకేశవ, భక్తాంజనేయ స్వామి దేవతల పునఃప్రతిష్ఠల ఉత్సవ కార్యక్రమానికి పాల్గొనవలసిందిగా జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పార్టీ కార్యాలయంలో తరిగొప్పుల భక్త కమిటీ తరుపున మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఆదివారం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, బృంగి శివకుమార్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, మంద చంద్రయ్య, సుంకరి యాదగిరి, దామెర లూకా తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ కమిటీ ఎన్నిక

**జనగామ టౌన్, మార్చి17 ప్రభాతవార్త :**
డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జనగామ మండల కమిటీని ఆదివారం ప్రకటించారు. కమిటీ మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గాజే అనిల్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బన్సీనాయక్, సంకటి యాదగిరి, మెరుగు రాజేందర్, కొమ్ము బాలనర్సయ్య, కార్యదర్శిగా తొట్టె నరేందర్, సహాయ కార్యదర్శిగా రెడ్డబోయిన రవీందర్, జినుకాల రాజు, ట్రెజరర్ కాల్నే ఉప్పలయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా సభ్యులు పనిచేయాలని, ఆరు గ్యారంటీలను అర్హులైన వారికి అందించాలని, అందరు కలిసి కట్టుగా పనిచేయాలని, దిశ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, ధర్మ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు, దూడల సిద్దయ్య, గొలుసుల దుర్గేష్, మహేందర్‌రెడ్డి, బనుక ప్రభాకర్, గువ్వ సత్యనారాయణ, లింగాల వెంకట్‌రాం రెడ్డి, ప్రకాష్ అరవింద్, బాలకృష్ణ, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాండ్ల పంపిణీ



**బచ్చన్నపేట, మార్చి17 ప్రభాతవార్త :**
పదవ తరగతి చదువుతున్న కబడ్డీ క్రీడాకారులకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా నర్మెట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌నాయక్ తన సొంత ఖర్చులతో పరీక్షలకు అవసరమయ్యే ప్యాడ్స్‌తో సామాగ్రిని విద్యార్థి సంఘం నేత అఖిల్‌మాలతో కలిసి అందచేశారు. అనంతరం దాత మోహన్ నాయక్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు అందరు కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అలాగే యువత ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుతోపాటు ఆటల్లో కూడా ఉండాలని దానికి గాను తమవంతు సహకారం అందించడానికి ఎప్పటికీ సిద్ధమన్నారు. విద్యార్థినేత అఖిల్ మాల మాట్లాడుతూ విద్యార్థులకు తమవంతు సహకారంగా పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని అందించడం చాలామంచి ఆలోచన అని మోహన్‌నాయక్‌కు బచ్చన్నపేట యువత తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచిస్థాయిలో ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు మోహన్‌నాయక్‌కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ దాచెపల్లి అభి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ మృతిపట్ల నివాళులర్పించిన కాంగ్రెస్‌నాయకులు



**దేవరుప్పుల, మార్చి17 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకుడు పులిపంపుల నరేష్ శనివారం సాయంత్రం మృతిచెందగా నరేష్ భౌతికకాయాన్ని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లశ్రీరాములు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకుడు తోగకూరి పాండుకృష్ణ, ఒడపల్లి రవీందర్, సైదులురెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఒడపల్లి పుల్లయ్య, ఒడపెల్లి కొమురయ్య, చింత నిఖిల్, కొంగరి ఉమేష్, చింత వెంకన్న, చింత ఉపేందర్, చింత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీ సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లా యంత్రాంగం లోక్ సభ ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వాము లైనందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాతానకలికంగా రద్దు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎనర్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరుగుతుందని, ప్రజలు గమనించి ఫిర్యాదులు అందజేసేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

# కుప్పలు కుప్పలుగా సైడు బర్మ్ లు

**- పత్తా లేని కాంట్రాక్టర్**

**-ప్రమాదం పొంచిఉందంటూ**

**ప్రయాణికుల ఆందోళన**

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త

ప్రధాన రహదారికి ఇరువైపులా చదునుగా ఉండాల్సిన సైడు బర్మ్ లు కుప్పలు కుప్పలుగా ఉండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలో నెలకొంది. చెన్నారావుపేట మండలం మీదు నుండి ఉన్నటువంటి నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారికి గత మూడు నెలల క్రితం తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. అట్టి పనులు సైతం ముక్కుతూ మూలుగుతూ కొనసాగాయి. కాగా తాత్కాలిక మరమ్మత్తుల కోసం సదరు గుత్తేదారు రోడ్డును తవ్వి అట్టి రోడ్లకు ఇరువైపులుగా కుప్పలు కుప్పలుగా పోశాడని



పలువురు పేర్కొంటున్నారు.

**-పత్తాలేని కాంట్రాక్టర్....**

హడావుడిగా తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోయాడని పలువురు పేర్కొంటున్నారు. మిగతా పనులు చేయకుండానే వదిలేశారన్నారు. రోడ్డుకు ఇరువైపులా పోసిన మట్టిని పాత బీటీ రోడ్డు డాంబర్ ను కుప్పలుగా పోసి వదిలేశారంటున్నారు. తిరిగి దానిని యంత్రాల సహాయంతో చదును చేయాల్సి ఉండగా అదేమి లేకుండానే వెళ్లిపోయారన్నారు. అంతేగాక పోసిన రోడ్డుకు సమాంతంగార ఉండాల్సిన సైడు బర్మ్ లు అస్తవ్యస్తంగా ఉన్నాయంటున్నారు.

**-ప్రయాణికుల ఆందోళన....**

కాగా రోడ్డు వెంట పలు చోట్ల ఉన్నటువంటి కుప్పలు కుప్పల సైడు బర్మ్ లతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకస్మాత్తుగా రోడ్డు దిగి తిరిగి ఎక్కే పరిస్థితి లేదంటున్నారు. రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుండటంతో రోడ్డుకు ఓ వైపు వెళ్లాలంటే ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. నిబంధనలకు చేయాల్సిన సైడు బర్మ్ పనులు అలానే వదిలేయడం సరికాదంటున్నారు. అధికారులు సైతం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరగకుండా ముందే అధికారులు మేల్కొని సైడు బర్మ్ లు చదును చేసే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెంది తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా, పట్టణ అధ్యక్షులు ఈసం కుమార్, పట్టణ ఇంచార్జి కొమ్ము వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు మద్దెల రాంబాబుతో పాటు సుమారు 70మంది యువకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిక్కాజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా నూతన కమిటీ ఎన్నిక

దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవార్త

బిక్కాజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా నూతన కమిటీ అధ్యక్షురాలుగా అంగీర్క కరుణను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు తక్కళ్లపెల్లి రజిత, నల్ల లావణ్య, కార్యదర్శి కన్నెబోయిన రమ, సహాయ కార్యదర్శి చెలుకపల్లి సునిత, కోశాధికారి ఇజ్జగిరి సత్య, కమిటీ సభ్యులు ఇజ్జగిరి శ్రీలత, గాదెం సరోజన, నల్ల రమ, గాదెం కొమురమ్మ, బండారి సునిత, ఇజ్జగిరి పోషక్క, దాసరి స్వాతిలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సునితరావు, జిల్లా అధ్యక్షులు కర్భాటి పార్వతమ్మ, మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా కృషి చేస్తామన్నారు.



## నిరుపేద ముదిరాజ్ కుటుంబాలకు అండగా మెపా

**-రాష్ట్ర నాయకుడు దండు చిరంజీవి**



నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

నెక్కొండ మండలం వెంకటాపురం, గ్రామానికి చెందిన పట్టల రచన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్(మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కోరగా.. రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ 50 కేజీల బియ్యం, కేసముద్రం, మండల మేపా అధ్యక్షుడు నారబోయిన రమేష్ముదిరాజ్ లు 50 కేజీల బియ్యం మొత్తంగా ఒక క్వింటా బియ్యంను పిట్టల రచన కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు. ఈ సహాయం చేసిన మెపాకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, జిల్లా నాయకులు మహేష్, శ్రీనాథ్, మండల నాయకులు, చిట్టెబోయిన మధు, కొండయ్య, కొండా శ్రీను, మహేష్, మేపా సభ్యులు పాల్గొన్నారు.

## మంచినీటి బావిని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని వరమ్మ తోట బావి, ఫిల్టర్ బెడ్ నల్లాల బావిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బావులను ఫిల్టర్ బెడ్ ను వెంటనే మరమ్మత్తులు చేసి వేసవిలో పట్టణ ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా నీరు అందించాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందికి సూచించారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్లో నెక్కొండ మండల మేరు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మేరు కులానికి మేర కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ 16 కార్పొరేషన్లు ప్రకటించడం జరిగింది. అందులో మేర కార్పొరేషన్ను ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి క్యాబినెట్ మంత్రులందరికి వరంగల్ జిల్లా మేరు



సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి మేరు కులానికి కార్పొరేషన్ కావాలని కోరినప్పటికి ఏ ప్రభుత్వం స్పందించలేదని, మేరు కులస్తుల కోరిక అయిన కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తూ మా కళను సహకారం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మనస్పూర్తిగా రాష్ట్ర మే సంఘం, వరంగల్ జిల్లా మేరు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామని అన్నారు. మేరకు కులస్తుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పెద్దలను కలిసి సాధించుకుంటామని, చాలా బీదరికంలో ఉన్న మేరు కులస్తులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల మేరు సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తకొండ గణేష్, నెక్కొండ పట్టణ మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామగిరి సతీష్, నెక్కొండ మేరు సంఘం నాయకులు కీర్తి అనిల్, కీర్తి ఉప్పలయ్య, పెండ్యాల నరసింహస్వామి, కీర్తి సురేష్, కీర్తి రామ్మోహన్, పెండ్యాల రాజు, సంగ రాజు, రామగిరి లక్ష్మయ్య, పెండ్యాల సాయికుమార్, కొత్తకొండ హోమ్ చందర్, పెండ్యాల శ్రీకాంత్, గట్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ

**-సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని గొట్లకొండ గ్రామానికి చెందిన బానోతు ఉమ్లానాయక్ కుమారుడు సురేష్ ప్రత్యూషల వివాహానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, మండల నాయకులు, ఈదునూరి సాయికృష్ణ, దూడిమెట్ల కొమురయ్య, ఆవుల చంద్రయ్య, ఎంపిటిసిలు శంకర్ నాయక్, రవి, మండల నాయకులు శంకర్ రావు, మహిపాల్ రెడ్డి, బీకునాయక్, వెంకట్రామ్, బాల్నె ప్రశాంత్ లు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా పరీక్షలు రాసి జిల్లాను ముందు వరుసలో నిలపాలి**

**విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి...**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

10వ తరగతి విద్యార్థి దశకు మలుపు అని, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లితండ్రులకు, మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండ సజావుగా, సక్రమంగా పరీక్షలు రాయాలని సూచించారు. సంవత్సరం పాటు విద్యార్థులు ఎంతో కృషి, పట్టుదలతో చదువుకున్నారని, ముఖ్యంగా పరీక్షల సమయంలో వత్తిడికు గురికావొద్దని ఆయన తెలిపారు. ఆరోగ్యం పట్ల జాగ్రతలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి నుండి ప్రారంభం కానున్న పదన తరగతి పరీక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి మన జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్ష సమయాని కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, విద్యార్థులు పరీక్ష చేరుకోవడానికు అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.18వ తేది సోమవారం నుండి ఏప్రిల్ 2వ తేది వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా 20 పరీక్ష కేంద్రాలలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి విద్కార్థులను ఒక గంట ముందు నుండే అనుమతించాలని అన్నారు. చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.20 పరీక్షా కేంద్రాలకు గాను 20 మంది చీఫ్ సూపరింటెండెట్లు, 20 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 240 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించనున్నారని తెలిపారు. ముగ్గురు సంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ప్రారంభం నుండి ముగింపు వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరిగినా సంబంధిత సిబ్బందికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షకు గైరాజరైనా విద్యార్థుల వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా క్లోజ్డ్ వాహనాలలో భధ్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యాక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్ వంటి పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్లను, సిబ్బందిని విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులకు సైతం సెల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో ఉంచాలని పరిక్షా కేంద్రాలలో విద్యార్థులు మరుగుదొడ్లు గుర్తించడానికి వీలుగా సూచిక బోర్డులు ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుడదని ఏదైన సమస్య వస్తే వెంటనే డిఇఓ తన దృష్టికి తీసుకురావడంతో పాటు సంబంధిత గ్రూపులో పోస్ట్ చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంచాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకద్బంధిగా నిర్వహించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఒత్తిడికి గురికాకుండా మానసిర ప్రశాంతతతో పరీక్షలు రాసినప్పుడే మంచి స్కోరింగ్ సాధిస్తారని అన్నారు. పదవతరగతి విద్యార్థులు మానసికపరమైన ఒత్తిడిలను అధిగమించేందుకు డిఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 98854 62305 కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేస్తే సలహాలు, సూచనలు అందాస్తారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేరొన్నారు. ప్రతి రోజు పరీక్షా పేపరును పోస్టల్ శాఖ ద్వారా రవాణా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ప్రకాష్‌రెడ్డికి కార్పోరేషన్ పదవి

భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 37 కార్పోరేషన్‌లకు చైర్మన్‌లను నియమించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడుగా పేరుగాంచిన అయిత ప్రకాష్‌రెడ్డి దాదాపు 30 ఏళ్లుగా కాంగ్రేస్ పార్టీలో పలు పదవులను చేపట్టారు. 2019 నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ అద్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన నియామకం పట్ల భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్ హర్షం ప్రకటించారు. కాగా ఆదివారం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జిల్లాకు చెందిన నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మిక నేత జనక్‌ప్రసాద్‌కు కార్పోరేషన్ పదవి

భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 37 కార్పోరేషన్‌లకు చైర్మన్‌లను నియమించింది. కార్మిక రంగంలో గత కొన్నేళ్లుగా కార్మిక పక్షపాతిగా పనిచేస్తూ ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న ఆయనను గుర్తించిన కాంగ్రేస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ అడ్వాయిజరీ బోర్డు కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించింది. కాగా ఆయన నియామకం పట్ల భూపాలపల్లి ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ నాయకులు పసునూటి రాజేందర్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## క్షతగాత్రులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త



బస్సు ప్రమాద క్షతగాత్రులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భూపాల పల్లి పట్టణ సీపీఐ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం సీపీఐ పార్టీ బృందం పరామర్శించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు మహిళలను ప్రభుత్వమే ఆదుకోవాలని, తీవ్రంగా గాయపడిన వారిలో బొల్లి సమ్మక్క, దుర్గం రాజేశ్వరి, మంతన లావణ్య పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందటం కోసం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేశమిశ్రా చొరవ చూపాలని కోరారు. అదే విధంగా గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వేమలు శ్రీకాంత్, బొడ్డు మనోజ్, వాసం రజిత, మౌనిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాన్విక చికెన్ సెంటర్‌ని ప్రారంభించిన మాజీ గ్రంథాయల సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్

ప్రభాతవార్త-సుబేదారి:



ఆదివారం రోజు ఖాజిపేటలో సాన్విక చెకెన్ సెంట్‌ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలపింక్ అసోసియేషన్ అధ్యక్షులు, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీరజాలి, ఎలుకంటి రాములు, జక్కుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పచెప్పిన ఎసై భవాని సేన్

కాళేశ్వరం, మార్చి 17, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని స్వామివారి దర్శనానికి మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేటకు చెందిన కర్ల వెంకన్న అనే వృద్ధుడు శనివారం వచ్చి తప్పిపోగా వారి కుటుంబ సభ్యులు కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో సమాచారం అందించారు స్పందించిన పోలీసులు ఆలయ బస్టాండ్ గోదావరి పరిసర ప్రాంతాల్లో వెతుకగా ఆచూకీ దొరకపోగా మరుసటి రోజు ఉదయం బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు కనబడగా వారు కాళేశ్వరం పోలీసులకు అప్పచెప్పారు వెంటనే పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వృద్ధుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎసై రాజేశం కానిస్టేబుల్ రమేష్ గౌస్ లు పాల్గొన్నారు.



## సమాచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా మల్లస్వామి

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త



సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి మల్లస్వామిని ఏకగ్రీవంగా నియమించినట్లు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా గతంలో పనిచేసిన కూస సుదర్శన్‌పటేల్ వరంగల్ జిల్లా అసెంబ్లీ ఇంచార్జిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం నాడు మండల కేంద్రంలోని సహకార సంఘంలో జరిగిన సమావేశానికి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి యాకుబ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 21న హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగే సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భూ రక్షణకు నేడు ఆమరణ నిరాహార దీక్ష

**-విలేఖరి హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నాడు**

**-కొన్ని నెలల నుండి విలేఖరి మట్టిని విక్రయిస్తున్నా పట్టించుకోని అధికారులు**

**-అందుకు వత్తాసు పలుకుతున్న డిఈఈని సస్పెండ్ చేయాలి**

**-ముస్లిం జెఏసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్**



మహబూబాబాద్,మార్చి17,ప్రభాతవార్త

ముస్లింల భూ రక్షణకై నేటి నుండి నిజాంచెరువు సమీపంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ముస్లిం జెఏసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఎఫ్‌టిఎల్‌లోని నెక్లెస్ రోడ్డు తొలగించాల్సి ఉండగా దాన్ని తొలగించక కేవలం 669సర్వే నెంబర్ గల ముస్లింల భూమిలో సుమారు 20నుండి 30లక్షల విలువ చేసే మట్టిని డిఈఈ ఒ విలేకరితో కలిసి రాత్రి వేళల్లో జెసిబితో మట్టిని త్రవించి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై నెలరోజుల క్రితమే జిల్లా ఈఈకి, ఎస్.ఈకి వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసినా డిఈఈపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. విలేఖరి వృత్తిలో ఉండి హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టించాలని చూడడం విలేఖరి వృత్తికే మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. చెరువుకు పడమర ఉన్న భూములు కొన్న పేద, మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టడం, వారి పట్టా భూమిని తప్పుడు మ్యాపులతో ఎఫ్‌టిఎల్‌లో చూపించడం దారుణమన్నారు. ఇరిగేషన్‌లోని కొంతమంది అధికారులు, కుల సంఘాలలోని ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురిచేయరాదని ఇదే కొనసాగితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణలో ముస్లింలు ఏకపక్షంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేయడం జరిగిందని అలాంటి ముస్లింలు నేడు ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకోవడం అత్యంత బాధాకరం అన్నారు. ముస్లింల భూరక్షణకై అట్టి భూమిలో నిర్మించబోయే షాదీఖాన కొరకు తాము ఎంతకైనా పోరాడుతామని అన్నారు. ఇప్పటికైనా సంబందిత డిఈఈ, విలేఖరిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తుల కర్తవ్యం కావాలి

**-యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి**



ప్రభాతవార్త-బాలసముద్రం:

హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగార్జున అధ్యక్షతన హన్మకొండ కిషన్‌పురలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర అంశం మతోన్మాదం, ఫాసిజమని ఇది బిజెపి పాలిస్తున్న ఏ పది సంవత్సరాలలో మరింత బలపడిందని రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తులు తక్షణ కర్తవ్యమని అన్నారు. నేడు వామపక్ష సామాజిక శక్తుల చైతన్య కార్యక్రమాలు బలహీనత వలన దేశంలో మతోన్మాదం ఫాసిస్టు విధానాలతో ప్రజలను విచ్చిన్నం చేసే పాలకులు పుట్టుకొస్తున్నారని అన్నారు. దేశంలో మతం కులం పేరుతోనే కాకుండా ఆర్థిక విధానలతో ప్రజలను దీనస్థితి కూడా చేరుస్తున్నారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో బిజెపి యొక్క మత ఆర్థిక విధానాలను బలపరిచిన రాజకీయ పార్టీలు కూడా ప్రజలను దేశాన్ని విభజించు పాలించనే విధంగా ఉన్నాయని బిజెపి దాని బలపరిచే పార్టీల విధానాలను రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎండకట్టాలని ప్రజలను చైతన్యం చేసే సామాజిక వామపక్ష శక్తుల కర్తవ్యం మరింత కొనసాగాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ బిఎల్‌ఎఫ్‌తోనే రాజకీయ ప్రత్యామ్నాయం అని అన్నారు. పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో అగ్రవర్ణాల ఆదిపత్యానికి ప్రజల ఆకాంక్షను అంటగట్టిందని ఆరోపించారు. సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను దూరం పెట్టిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ మతోన్మాద సంస్థలను బలపరుస్తూ పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేసే విధానాలను ప్రవేశపెట్టి మనుదర్మ విధానాన్ని బలపరుచుకొని దేశాన్ని పరిపాలించడానికి ప్రయత్నం చేస్తుందని అంత దుర్మార్గపు బిజెపితో పాటు సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్‌ను కూడా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన ప్రజానీకం ఓడించి బిఎల్‌ఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వక్కళ కిషన్, మంద భద్రయ్య, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**-ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు**



ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు అన్నారు. కరీంనగర్ జోనల్ స్థాయి, విస్తృత సమావేశం ఆదివారం హన్మకొండలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆర్టీసిలో కొత్త బస్సులు కొనలేదని, కొత్త నియమకాలు జరగలేదని, పని భారం, పెరిగిందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం, వల్ల ఆర్టీసి కార్మికులపై మరింత పనిభారం పెరిగిందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన 3000 బస్సులు కొనుగోలు చేయాలని అందుకు అవసరమైన సిబ్బందిని నియమకాలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలు బాధ్యతాయుతంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని సమస్య పరిష్కారం కోసం ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ రామచందర్, టి.ఎల్లయ్య, ఖమ్మం నుండి అధ్యక్ష కార్యద్శులు రాంబాబు, సుధాకర్, కరీంనతర్ నుండి రాజయ్య హాజరయ్యారు. వరంగల్-1 డిపో నుండి అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, ఉపేంద్రచారి, హనుమకొండ డిపో నుండి కృష్ణమూర్తి, మహేందర్, వరంగల్-2డిపో నుండి రమణ శ్రీనివాస్ హాజరయ్యారు. కార్మికుల పైన పనిపారాలు పెరిగినందున కార్మికుల యొక్క సంక్షేమం ప్రభుత్వం యాజమాన్యం చూడాలని కార్మికులకు రావలసిన పిఎఫ్, బకాయిలు, సిసిఎస్ నిధులు 2013 వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 2017 వేతనం 21 శాతంను తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా వేతనం ఏలియన్స్ వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రీజియన్ ట్రేజరర్ ఎన్.శ్రీనివాస్‌పాషా, సతీష్, రవి, రమణ, ప్రభాకర్, సునీత, సుధా, మనమ్మ, నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశం విజయవంతం చేశారు.


# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల


## బిజెపి మండలపార్టీ అధ్యక్షునిగా హరికృష్ణ

మరిపెడ,మార్చి17,ప్రభాతవార్త



బిజెపి మరిపెడ మండల అధ్యక్షునిగా ఆకుల హరికృష్ణ ఆదివారం జిల్లా అధ్యక్షుడు వైవి రావు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చినందున వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో పార్టీని విజయతీరాలకు చేర్చుతామన్నారు.

## ధరలకనుగుణంగా వేతనాలు నిర్ణయించాలి

కురవి,మార్చి17,ప్రభాతవార్త



పెరిగిన ధరలకు అనుగుణగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల నోటిఫికేషన్‌లను సవరించి వేతనాలు నిర్ణయించాలని సిపిఐటి జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కురవి మండలకేంద్రంలో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 73షెడ్యుల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కోటి ఇరవై లక్షల మంది నష్టపోయే విధంగా చాలా తక్కువగా వేతనాలు నిర్ణయించారన్నారు. పారిశ్రామికవేత్తల ఒత్తిడికి తలొగ్గకుండా కనీస వేతనాలు రూ.26వేలకు సవరించి జీవోలు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అంగన్వాడిలకు మే నెలమొత్తం సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లయ్య, నాయకులు నాగభూషణం, గోపయ్య, చంద్రావతి, గోపమ్మ, శ్రీను, వనజ, జయమ్మ, పూర్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**-సీపీఐ ర్రాష కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**-సీపీఐలో పలు పార్టీల నుండి చేరికలు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



పేదల కోసం పోరాడేది కమ్యూని స్టులేనని, ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. హసన్‌పర్తి మండలంలోని సుబ్బయ్యపల్లి గ్రామం నుండి 20మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం సిపిఐలో చేరగా వారికి సీపీఐ నాయకులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తక్కళపల్లి శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల తరుపున వారి సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేని అన్నారు. బూర్జువా పార్టీలకు ఎన్నికలప్పుడే ప్రజలకు గుర్తుకు వస్తారని, కానీ, ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిరుపేదలను ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం వేలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదేనని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థినే గెలిపించుకునేందుకు సిపిఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బికెయు జాతీయ కార్యవర్గ సభ్యులు మోతె లింగారెడ్డి, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపాలిటీ పలు వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఎగ్బల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని సుభాస్ నగర్ కాలనీలోని మహాలక్ష్మి రైస్ మిల్ ఆయిల్ మిల్ నుండి శివాలయం వరకు ఉన్న మురికి కాల్వలను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ మురికి కాలువలు శిధిలావస్థకు చేరినాయని పూడిక సరిగా తీయకపోవడం వలన కాలువలోని నీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితులు దాపురించాయని కాలనీవాసులు వలువురు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పాలకవర్గం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, చింతల నాగరాజు, భోనగిరి గణేష్, మొగిలిపాక కృష్ణ, దండు నాగరాజు, బొడ్డ కుమార్, బొడ్డు శివ, వినోద్, చింతల చింటూ, మొగిలిపాక నరసింహులు, విజయేందర్, నరసింహులు, ముక్క నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామివారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో రెండోరోజు ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగించారు. మూడు రోజులపాటు భక్తుల కోసం ఈ శిబిరం కొనసాగుతుందని వైద్యాధికారిని సుప్రియ తెలిపారు. ఆలయ ట్రస్ట్ ఈ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గుడారం ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు, డీహైడ్రేషన్ కాకుండా అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, భక్తులకు అవసరమయ్యే మందు గోళీలు, టానిక్‌లను అందజేస్తున్నారు. అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎన్ఎం కవిత, మాధవి, ఆశ వర్కర్లు కృష్ణనీల, జయశ్రీ, మహేశ్వరి, లక్ష్మీప్రసన్న తదితరులు ఉన్నారు. క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శాఖ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. వైద్య శిబిరం ఏర్పాట్లు పట్ల రాజాపేట మండలం జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## భక్తి శ్రద్ధలతో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ధ్రువ మూర్తి ప్రతిష్ట మహోత్సవం

### -తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షలుచే అద్భుత కార్యక్రమం

### -శ్రీ స్వామివారి జయ జయ ధ్వానాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షలు, చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు సిద్దిపేట బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతిల పర్యవేక్షణలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఈ విశేష తంతు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ జిల్లాలలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామివారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా ధ్రువమూర్తి ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శోభయమానంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు ఇతర భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం ఇతర విశేష పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.





## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
ఎస్ఎఫ్ఐ పోచంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానం, రెండవ స్థానాలు సాధించిన గౌతమి హై స్కూల్ విద్యార్థులకు హెడ్మాస్టర్ రావుల జంగయ్య బహుమతులు అందజేశారు. ఆకుల విశాల్ తేజ, ఆర్.మనోహర్ సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగదేవి సాయినాథ్ మాట్లాడుతూ.. సోమవారం జరగబోయే 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ ఎలాంటి భయాందోళన చెందొదని, పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకుని పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పరమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కోడు అమలు

వలిగొండ ప్రభాతవార్త:
పార్లమెంటు ఎన్నికల కోడు అమలులోకి రావడంతో అధికారు కోడు అమలు పనుల్లో నిమగ్నమైయ్యారు. ఫ్లెక్సీలు గోడరాలు తొలగించడం, నాయకుల విగ్రహాలకు ముసుగులు, అభివృద్ధి పనుల శిలాఫలకాలకు స్టిక్కర్లు అతికించడం వంటి పనులకు ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించారు.



## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

పెన్‌పహాడ్,17మార్చి,ప్రభాతవార్త:
మండల పరిధిలోని మాచారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఈ వాహనాలు తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హుజూర్ నగర్‌కు చెందిన మారిపెల్లి ఉదయ్,బి అశోక్ కుమార్,బెల్లంకొండ సైదులు,కోదాడకు చెందిన సాయికృష్ణ,జగ్గయ్యపేటకు మండలం షేర్ మార్తి సురేంద్ర,చెందినశివకృష్ణలు పేకాట పటుటకుని అరెస్టు చేసినట్లు తలిపారు.

## ప్రభుత్వ విప్‌కు క్షీరాభిషేకం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం గొలనుకొండ గ్రామానికి చెందిన గ్రామ లబ్ధిదారులకు పది ఎకరాల 30 గుంట భూమిలో 189 మంది ప్లాట్ల లబ్ధిదారుల పొజిషన్‌ను 27 సంవత్సరాల కల నెరవేర్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో భీమ గాని హరిబాబు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జీవితాంతం రుణపడి ఉంటామని, మా కాలనీలో ఇందిరమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కోసం కృషి చేయాలని కోరారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ఆలేరు ప్రభాతవార్త:
నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ తెలిపారు. ఆలేరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో 240 మంది విద్యార్థులు, జేఎంజే హై స్కూల్ ఆలేరులో 240 మంది విద్యార్థులు, శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆలేరులో 192 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## భువనగిరిలో సైకో దాడి... కేసు నమోదు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మునీర్ అనే యువకుడు తప్పతాగి మద్యం మతుత్తకు ఆదివారం బ్లేడుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే సింగన్నగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులు కూల్ డ్రింక్స్ నిమిత్తం హౌసింగ్ బోర్డ్‌లోని కిరాణా షాప్ వద్దకి వెళ్లారు. అదే సమయంలో అక్కడే ఉన్న సైకో మద్యం మత్తులో తూలుతూ బ్లేడుతో విద్యార్థులపై దాడి చేస్తుండగా అక్కడే ఉన్న కాలనీవాసులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మోటకొండూర్ ప్రభాతవార్త:
మోటకొండూర్ పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం, పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరెంట్ ఎర్ర లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయన్నట్లు తెలిపారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు 227 మంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు ఆమె తెలిపారు.

# గూడూరులో గోటి తలంబ్రాల దీక్ష

*గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)*

శ్రీరామ నవమి సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలో గోటి తలంబ్రాల ప్రాధాన్యత గురించి తెలిసిందే. ఈసారి గూడూరు నుండి కూడా భద్రాచలానికి గోటి తలంబ్రాలు పంపించే తంతుకు ఇక్కడి భక్తులు శ్రీకారం చుట్టారు. వరి గింజలను గోటితో ఒలిచి తీసిన బియ్యాన్నే స్వామి వారికి తలంబ్రాలుగా చేయడం ఈ గోటి తలంబ్రాల ప్రత్యేకత. ప్రతి శ్రీరామనవమికి వివిధ గ్రామాల నుండి భద్రాచలానికి ఈ గోటి తలంబ్రాలను తరలించేందుకు భక్తులు పోటీ పడుతుంటారు. కాగా గూడూరు నుండి కూడా మొట్టమొదటిసారిగా భద్రాచల రాములవారికి గోటి తలంబ్రాలు సమర్పించుకునేందుకు మండలానికి చెందిన సేవికాసమితి సభ్యులు ముందుకొచ్చారు. సేవికాసమితి ప్రధాన ప్రతినిధి పింగిలి స్వరూపరాణి ఆధ్వర్యంలో భద్రాచలం నుండి తెప్పించిన ధాన్యం గింజలను ఒలిచి బియ్యాన్ని తీసే ప్రక్రియను చేపట్టారు. ఈమేరకు స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో రామనామస్మరణ మధ్య గోటి తలంబ్రాల దీక్ష కొనసాగిస్తున్నారు. వచ్చే పౌర్ణమి లోగా ఈ



తలంబ్రాల బియ్యాన్ని భద్రాచలం రాములవారి గుడికి చేర్చాల్సి ఉందని స్వరూపరాణి తెలిపారు. అదే విధంగా శ్రీరామనవమి సందర్భంగా గూడూరులో నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవంలో కూడా గోటి తలంబ్రాలు స్వామి వారికి సమర్పించుకోవచ్చని, అయితే పెద్ద సంఖ్యలో భక్తులు ఈ దీక్షలో పాల్గొంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు.




## రౌడి షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

*గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)*



రౌడీ షీటర్లుగా నమోదైన వ్యక్తులు స త్రువర్తనతో మెదలాలని గూడూరు సిఐ కోట బాబురావు కోరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లుగా గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదై ఉన్న వారికి ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈమేరకు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు వారిని పిలిపించి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి గొడవలు సృష్టించే ప్రయత్నం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్ పాల్గొన్నారు.

# జ్ఞాపకశక్తి చాన్స్ కాదు చాయిస్ మాత్రమే

*గార్ల, మార్చి17 (ప్రభాతవార్త):*

ఆసక్తి, సాధన, తర్ఫీదు, పునశ్చరణ ద్వారా సమకూరే జ్ఞాపక శక్తి వరంకాదని, కేవలం చాయిస్ లాంటిదేనని బేసిక్ మెమొరీ ట్రనర్ వజ్రం నాగేశ్వరావు అన్నారు. విద్యార్థులకు పరీక్షలపై భయం అపోహ, ఆందోళనలకు గురి కాకూడదని ప్రోత్సహం అదించాలనే బేసిక్ మెమొరి తరగతులలో ఆయన మాట్లాడుతు పరీక్షలు ఉన్నత స్థాయికి దోహదం చేసే పండువ లాంటివని ప్రగతికి సోపానాలని పెర్కొన్నారు. చదివినది, విన్నది, చూసినది, అనుభవించినది తిరిగి గుర్తుకు తెచ్చుకోవడానికి వీలుగా మెదడులో భద్రపరుచుకునే శక్తియే జ్ఞాపకశక్తి అన్నారు. తన స్థాయిని, శక్తిని తక్కువ అంచనా వేసుకోవడం నెగిటివ్ ఫీలింగ్ అన్నారు. అవగాహనతో అర్థవంతంగా చదవాలని, చదివినది జ్ఞాపకంలో ఉంచుకోవడం, చదివిన దానిని పునఃశ్చరణ ద్వారానే జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని, దానిని తిరిగి పరీక్షలలో రాయడం అభ్యాసన పద్ధతులను వినియోగించుకోవాలన్నారు. నాకు చదివినది గుర్తుండదని జ్ఞాపకశక్తి తక్కువని తనలోతానే బలహీనతలను సృష్టించుకొని భయాలు పెంచుకోవడం న్యూనతాభావాలను పెంచుకోవద్దని, నేను బాగా చదవగలను, చదివింది పరీక్షలలో రాయగలని,




అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలని పాజిటివ్ దృక్పథంతో ముందుకు పోవాలని సూచించారు. చదువులో చేతిరాత సైతం ఒక ముఖ్యభాగమేనని, ప్రశ్నాపత్రం చదివిన తదుపరి బాగారాయగలనని ప్రశ్నలకు సెక్షన్ నెంబర్, ప్రశ్నా సంఖ్య రాసి చక్కటి చేతిరాతతో చక్కగా సమాధానాలు రాయాలని, మంచి మార్కులు పొందాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ గెలుపు కొరకు కృషి చేయాలి

*గూడూరు, మార్చి 17, (ప్రభాతవార్త)*



త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాం గ్రెస్ గెలుపు కొరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డిలు కోరారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ ఎంపి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీ బూత్ కమిటీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పని చేయాలన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాల అమలు దిశగా నిరంతరం శ్రమించిన సిఎం రేవంతర్‌రెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎంగా ఆయనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి, కంకటి ఉప్పలయ్య, అమరేందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల రహదారులకు మహర్ధశ

### - రూ.6.50 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

*పాలకవీడు మార్చి 17 (ప్రభాతవార్త)*

పాలకవీడు మండలంలోని పలు గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.6.50 కోట్లుమంజూరు చేశారని పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌వి.సుబ్బారావులు తె లిపారు. ఆదివారం పాలకవీడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బెట్టెతండా గ్రామం నుంచి శూన్యపాడు గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రూ.3.5 కోట్లు, ముసిఒడ్డుసింగారం గ్రామం నుంచి రోళ్లవారిగూడెం వరకు రూ.1.80 కోట్లు, రాఘవాపురం గ్రామం నుంచి అలి గాపురం వరకు రూ.1 కోటి, బెట్టెతండా గ్రామం నుంచి మూసీనదికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.10లక్షలు, ముసి ఒడ్డుసింగారం గ్రామంనుంచి రోళ్లవారిగూడెం గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.10లక్షలు కలుపుకొని మొత్తం రూ.6.5 కోట్లు



మంజూరు చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి తాజాగా మంజూరు చేసిన నిధులతో కలుపుకొని మొత్తం రూ.10కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. నిర్మాణాలు పూర్తయితే పాలకవీడు మండలంలోని దాదాపు అన్ని రహదారులు అద్దాల్లా మెరవనున్నట్లు పేర్కొన్నారు. పాలకీడు మండల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కా ంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్,పాలకవీడు, శూన్యపాడ్ ఎంపిటిసిలు మీసాల ఉపేందర్, కవిత, నియమానాయక్, నాయకులు సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరంపై కేసు నమోదు

*గార్ల, మార్చి17 (ప్రభాతవార్త):*

సైబర్ నేరగాళ్ళ చేతులో చిక్కి ఒవ్యక్తి మోసపోయిన సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిఇ అంజనాపురం గ్రామానికి చెందిన గుగులోత్ సాయికుమార్ సెల్ యూట్యూబ్ చూస్తుండగా దానిలో ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రపథకంలో ఆల్‌ఇండియా ఫెర్టిలైజర్స్ వారు కెమికల్ సహకారంతో ప్రవేశపెట్టినట్లు బ్రోచర్ ద్వారా తెలిపారన్నారు. అందుకు సమాచారం కావాలని కోరగా వాట్సప్ ద్వారా లింకు పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరినట్లు, అందుకు పలు దఫాలుగా ఫోన్‌పే ద్వారా 1,35,000రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. అంతటితో సరిపెట్టుకోక వారు ఇంకా 75వేలు చెల్లించాలని కోరినట్లు ఈవిషయాన్ని చూసి సైబర్ నేరగాళ్ళ చేతులో మోసపోయినట్లు బాధితుడు సాయికుమార్ ఫిర్యాదులో పెర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మండలంలో ఎక్కడైనా సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతే 1930నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై పెర్కొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

*నేరేడుచర్లటౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)*

రైతుల వద్ద మిల్లర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరుగాలం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తీరా పంట చేతికి వచ్చేసరికి మిల్లర్లు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. మిల్లర్లు సిండికేట్ అయి పూటకో ధర నిర్ణయిస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు రూ.300-రూ.400లు కోతపెట్టి రూ.2100నుండి రూ.2250లు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు గిట్టుబాటు ధర కల్పించడంలో మిల్లర్లతో మాట్లాడి న్యాయం చేశారని అదే న్యాయం ఈరోజు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్య క్రమంలో మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి,ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకటేష్ ఉన్నారు.

# కక్షిదారులకు సత్వర న్యాయం దిశగా కోర్టులు పనిచేయాలి

## -హైకోర్టు జడ్జి కే.లక్ష్మణ్

*నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త*

కక్షిదారులకు సత్వర న్యాయం దిశగా కోర్టులు పనిచేయాలని హైకోర్టు జస్టిస్ కే.లక్ష్మణ్, నామావరపు రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం నర్సంపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్సు ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ 1937వ సంవత్సరంలో ప్రారంభమైన నర్సంపేట కోర్టుకు ఎంతో ఘన చరిత్ర కలిగి ఉందని, ఎంతో అనుభవజ్ఞులైన ప్రతిభ గల న్యాయవాదులు ఈ కోర్టులో పనిచేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టమని తెలిపారు. ఈ కోర్టు ద్వారా అనేక మంది పేద ప్రజలకు న్యాయం చేకూర్చడం జరిగిందని తెలిపారు. కేసులు, ఎక్కువ పెండింగ్‌లో ఉన్న కారణంగా అడీషనల్ కోర్ట్స్ మంజూరు చేశామని, ఇక నుండి సంవత్సరాల కొద్ది పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను సత్వరమే పరిష్కారం



లభిస్తుందని తెలిపారు. న్యాయవాదులంతా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ, ప్రతిభను సంతరించుకుంటూ కక్షదారులకు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని



కలిగించేలా చేయాలని కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు పూర్వకాలపు బిల్లింగ్‌ను రెనోవేషన్ చేయించాలని, రికార్డు రూమ్లను సరైన రీతిలో భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అదనపు జిల్లా న్యాయస్థానాన్ని నర్సంపేటకు మంజూరు చేయాలని కోరగా నేటి ముఖ్య అతిథులైన గౌరవ జడ్జీలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిజిష్టర్ నందికొండ నర్సింగరావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, హన్మకొండ జిల్లా న్యాయమూర్తి కృష్ణమూర్తి, సబ్ జడ్జి సాయికుమార్, జూనియర్ సివిల్ జడ్జి శిరీష, జిల్లాలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, కార్యదర్శి సిలువేరు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు పుట్టపాక రవి, సీనియర్ అడ్వకేట్ అంబటి శ్రీనివాస్, కొడిదెల సంజయ్‌కుమార్, తండా సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, ఆర్.లక్ష్మినారాయణ, షేక్ రెహముద్దిన్, మోటూరి రవి, పొనుగోటి అజయ్, కొడెం శ్రీధర్, జన్ను మహేందర్, టి.సునీత, డి.రంగనాథస్వామి, గూళ్ల ప్రభాకర్, మంకలి ప్రభాకర్, తిరుమల్, చౌహాన్, బొడ్డుపెల్లి అజయ్, టి.స్రవంతి, నాగుల రమేష్, చాగంటి సూరయ్య, జంపాల కేదారి, రాజు, రాజేందర్, మంచిక రమేష్, రఫి, బొట్ల పవన్, తాళ్లూరి కృష్ణ, కంశాని, అశోక్, నాందగిరి రజినీకాంత్ పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో అధికారులందరు సమన్వయంతో పనిచేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,మార్చి17,ప్రభాతవార్త*

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7నియోజకవర్గాలు ఉన్నాయని అందులో మొత్తం 15,28,419మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 7,45,554, కాగా మహిళా ఓటర్లు 7,81,339 మంది ఉన్నారన్నారు. పార్లమెంట్ పరిధిలోని 1158ప్రాంతాలలో 1783పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో 7చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వీఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో వసతులు కల్పించామని, పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే రెండు దఫాలలో శిక్షణ తరగతులు నిర్వహించామని, జిల్లా ఎన్నికల కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఏదైనా పిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం సివిజి యాప్ (1950)ద్వారా తెలిపితే పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రచార సభలకు అనుమతులు సకాలంలో ధరఖాస్తు చేసుకుంటే



ఎన్నికల నిబందనల ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో ఫేక్‌న్యూస్‌లు సృష్టిస్తే ఎన్నికల సంఘం గైడెన్స్ ప్రకారం చర్యలు తీసకుంటామన్నారు. అనంతరం మినీ సమావేశమందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పోలింగ్ కేంద్రాలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల పర్యటనలు, సభల అనుమతులు, ఎన్నికల నిర్వహణకు సంబందించి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, అధనపు ఎస్పి చెన్నయ్య, డిపిఆర్‌వో రాజేందర్, ఆర్డివో అలివేలు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్‌నాయుడు, బిఆర్ఎస్ నుండి మార్నేని వెంకన్న, టిడిపి నుండి వంకాయలపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ చేపట్టాలి

## - జిల్లా ఉప ఎన్నికల అధికారి జి.సంధ్యారాణి

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిర్వహించాలని జిల్లా ఉప ఎన్నికల అధికారి జి.సంధ్యారాణి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమవేశం జరిగింది. ఈసందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్ పేర్లు, చిరునామా, సెల్‌ఫోన్ నంబర్లు స్పష్టంగా సూచించాలన్నారు. ముద్రించబడిన ప్రతులను మూడు అదనపు ప్రింట్‌లతోపాటు ప్రింట్‌చేసిన మూడురోజుల్లో ప్రచురణ కర్తనుంచి పొందిన డిక్లరేషన్‌తోసహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజాప్రాతినిథ్య చట్టం 1951 సెక్షన్ 127(ఎ) ప్రకారం పంపాలని తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్‌లు ఎన్నికల కరపత్రాలు పోస్టర్లు మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రొఫార్మలో సెక్షన్ 127ఎ(2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషనన పొందాలని, డిక్లరేషన్‌పై ప్రచురణ కర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్‌ప్రెస్ యజమాని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తోపాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన



డాక్యుమెంట్ కాపీల సంఖ్య సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమా చారాన్ని కూడా ప్రింటర్లు మూడు రోజుల్లోపు అందించాలని, అట్టి ప్రతి ముద్రించిన మూడురోజుల్లోపు ముద్రించిన ఎన్నికలు కరపత్రాలు పోస్టర్లు మొదలై వాటికి సంబంధించిన సమాచారాన్ని ప్రింటర్ ఒకేసారి కాకుండా విడిగా అందించాలని ఈ ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం ప్రింటింగ్‌ప్రెస్ లైసెన్స్ రద్దుచేయడం తోసహా యజమానిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, జిల్లాలోని ప్రింటింగ్‌ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.



# హైకోర్టు జడ్జిని స్వాగతించిన కల్టెక్టర్, ఎస్పీ

*ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆలోక్ ఆరాదే రామప్ప దేవాలయం దైవ దర్శనానికి వస్తున్న నేపథ్యంలో ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్ద గుడిని దర్శించుకునేందుకు ఆగగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్‌లు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

# రామప్పను దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్

*వెంకటాపూర్, మార్చి 17, ప్రభాతవార్త :*



ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాదే ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయం ప్రాశస్త్యం గురించి వివరించారు.

# పాకాలవాగు నీటిని విడుదల చేయాలి

*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*

మండలం లోని పాకాలవాగు పరీవాహక ప్రాంతాల్లో రైతులు సాగు చేసు



కుంటున్న పొలాలు ఎండి పోకుండా పాకాల వాగుకు నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసు కోవాలని మానుకోట ఎంపి కవిత జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు విజ్ఞప్తి చేసారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఓ వివాహ వేడుకకు హాజరైన ఎంపి కవితను గ్రామ రైతులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ పొలాలకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. దీంతో ఎంపి కవిత వెంటనే ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. లక్ష్మీపురం, గోవిందాపురం గ్రామాల రైతుల ప్రయోజనం ధృష్ట్యా పాకాల వాగు నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపి కవిత కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

## -తాడిచర్ల పరీక్ష కేంద్రంలో ఏర్పాటు పూర్తి

## -పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు

*మల్హర్‌రావు, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి ఏప్రిల్ రెండు వరకు పదవ తరగతి పరీక్షలు నిర వ్వహించడం జరుగుతుందని మండల ఎంఈఓ అజ్మెరా దేవా తెలిపారు. మండలంలోని తాడిచర్ల 47 మంది. తెలంగాణ మోడల్ స్కూల్ ఎడ్లపల్లి 68, కస్తూర్బ దుబ్బపేట 26, మల్లారం జిల్లా పరిషత్ పాఠశాల 02, వల్లంకుంట జిల్లా పరిషత్ పాఠశాల 06, రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల 07 గురు విద్యార్థుల చొప్పున మండల వ్యాప్తంగా 87 మంది బాలికలు 86 మంది బాలురు విద్యార్థుల మొత్తం 173 మంది విద్యార్థులలో తాడిచర్ల కేంద్రంలో 166 మంది విద్యార్థులు రుద్రారం పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు కాటారంలో పరీక్ష రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులను 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని విద్యార్థులు అందరూ ముందుగా కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు నిర్వహణ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రం వద్ద ఇతర వ్యక్తులకు అనుమతి లేదని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.